



# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ముంపు ప్రాంతాల సందర్శనలో కలెక్టర్**

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 07, డిసెంబర్ 2023 | 16 పేజీలు




# అకాల వర్షం.. అపార నష్టం

- నేలమట్టమైన వరి...
- రాలిపోయిన పత్తి
- విరిగిపోయిన మిర్చి చెట్లు...
- లోతట్టు ప్రాంతాలు జలమయం...
- మారుమూల ప్రాంతాలకు రాకపోకలు బంద్
- జలదిగ్బంధంలో ఏజెన్సీ గ్రామాలు
- వేల ఎకరాల్లో పంటలకు నష్టం
- పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు
- జిల్లా వ్యాప్తంగా 4038 మి లీమీటర్ల వర్షపాతం నమోదు...

**ఉధృతంగా ప్రవహించిన వాగులు, వంకలు**

కొత్తగూడెం, ప్రభాతవార్త:
"రైతే రాజు... రైతు లేనిదే రాజ్యం లేదు... రైతు దేశానికి వెన్నెముక".. అనే మాటలు చెప్పడానికే కానీ... నిజ జీవితంలో ఇది సాధ్యం కాదు... ఎందుకంటే మాటల్లో చెప్పినంత తేలిగ్గా రైతు రాజు కాలేడు... ఆరుగాలం కష్టించి, శ్రమించి తీరా పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షం రూపంలో మొత్తం నాశనం చేయడంతో రైతు ఆశలు అడిఆశలవుతున్నాయి... తొలకరి ప్రారంభానికి ముందు పొలాలను దుక్కులు చేసుకొని విత్తనాలు చల్లేటప్పటి నుంచి పంట చేతికొచ్చేంత వరకు కన్న బిడ్డల్లా పంటను కాపాడుకునే రైతు ఒక్కసారిగా వచ్చే తుఫాన్ ధాటికి పంట మొత్తం నాశనం కావడంతో విలవిల్లాడిపోతున్నాడు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా... ప్రస్తుతం రైతుల పరిస్థితి

2వ పేజీలో...




# వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను సర్వే చేసి ప్రతిపాదనలు సమర్పించాలి

ఖమ్మం,డిసెంబర్ 6, ప్రభాతవార్త

వర్షాల వల్ల దెబ్బతిన్న పంటల సర్వే చేసి ప్రతిపాధనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. బుధవారం కూసుమంచి మండలంలో కలెక్టర్ పర్యటించారు. కూసుమంచి గంగదేవి చెరువు పక్కన ఉన్న దెబ్బతిన్న వరి పొలాన్ని ఆయన పరిశీలించారు.







# ఇంటి గోడ కూలి... దంపతులు మృతి

**-రూ.లక్ష ఆర్థిక సహాయం అందచేసిన పొంగులేటి క్యాంప్ ఇంచార్జ్ దయాకరరెడ్డి**




# సబ్ సెంటర్ల పనులను త్వరతగతిన పూర్తిచేయాలి

**ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**



# అకాల వర్షం.. అపార నష్టం

(మొదటి పేజీ తరువాయి..)

దయనీయంగా మారింది. ఎంతో ఆశతో బాగానే పెట్టుబడులు పెట్టి పంటలకు చీడపీడలు ఆశించకుండా రసాయన మందులు కొట్టి పంటకు ఏం కాకుండా కాపాడుకునే రైతు అకాల వర్షాల నుంచి పంటలు కాపాడుకోలేకపోతున్నాడు. మరో వారం పదిరోజుల్లో పంట కోద్దామని, వరి కోతలు చేయాలని అనుకున్న రైతులు నేలమట్టమైన వరి పంటను, రాలిపోయిన పత్తి పంటను, విరిగిపోయిన మిర్చి చెట్లను చూసి బోరున విలపిస్తున్నారు. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మారుమూల ఏజెన్సీ గ్రామాలు జలదిగ్భంధంలో ఉండిపోయాయి. కొన్ని గ్రామాలకు వరద ప్రవాహం వల్ల మండల కేంద్రాలకు, పట్టణాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.

**- జిల్లాలో వేల ఎకరాల్లో పంటలకు నష్టం...**

జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజులుగా మిచౌంగ్ తుఫాన్ కారణంగా భారీగా వర్షాలు కురుస్తుండటంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. చేతికందిన పంటలు వర్షపు నీటిలో తడిసి పాడైపోతున్నాయి. కల్లాల్లో ఆరబోసిన వడ్లు పూర్తిగా తడిసి మొలకలు వచ్చే ప్రమాదం ఉందని చెప్తున్నారు. కోత దశలో ఉన్న పంట 95 శాతం వరకు నీట మునిగిందని అధికారులు చెప్తున్నారు. రైతులు అందరూ వెంటనే తమ పొలాల్లో ఉన్న నీటిని బయటకు కాలువల ద్వారా పంపాలని రైతులకు చెప్తున్నారు. చుంచుపల్లి మండలంలో చుంచుపల్లి తండా, పెనగడప, అంబేద్కర్ నగర్, రాంపురం గ్రామాల్లో వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. చుంచుపల్లి మండలంలో మొత్తం 1619 ఎకరాల్లో వరి పంట సాగు చేయగా 730 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని అధికారులు చెప్తున్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని హేమచంద్రాపురం, కారుకొండ , కారుకొండ రామవరం, అనిశెట్టిపల్లి, సీతారాంపురం, హోలియాతండా, వేపలగడ్డ, రేగళ్లలో మొత్తం 575 ఎకరాల్లో పంట నష్టం జరిగింది. సుమారుగా 85 ఎకరాల్లో వరి పంట నీట మునిగిందని, 490 ఎకరాల్లో వరి పంట పడిపోయిందని, మొత్తంగా 575 ఎకరాల్లో వరి పంటకు నష్టం జరిగిందని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. పాల్వంచ మండలంలో 1200 ఎకరాల్లో వరి పంట, 250 ఎకరాల్లో మిర్చి పంట, 200 ఎకరాల్లో ఇతర పంటలు నష్టపోయినట్లు తెలుపుతున్నారు.

**- లోతట్టు ప్రాంతాలు జలమయం...**

మిచౌంగ్ తుఫాన్ కారణంగా జిల్లాలోని లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లెందు, పినపాక, అశ్వారావుపేట నియోజకవర్గాల్లోని లోతట్టు ప్రాంతాల్లో భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. మండల అధికారులు, పోలీసులు లోతట్టు ప్రాంతాలను సందర్శించి ప్రజలు ఎవరు రాకపోకలు సాగించకుండా చరయలు తీసుకుంటున్నారు. బూర్గంపాడు మండలంలోని సున్నంబట్టి రహదారిపైకి వరదనీరు భారీగా చేరింది. ఉధృతంగా వరదనీరు ప్రవహిస్తుం డటంతో సున్నంబట్టి గ్రామానికి వెళ్లే రహదారిని పోలీసులు మూసివేశారు. బారికేడ్లు ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా పలు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. చుంచుపల్లి మండలంలోని పెనుబల్లి గ్రామం సమీపంలో ముర్రేడువాగు ఉధృతంగా ప్రవహించడంతో కొత్తగూడెం నుంచి పెనుబల్లి గ్రామానికి రాకపోకలను పోలీసులు బంద్ చేశారు.

**- జిల్లా వ్యాప్తంగా 4038 మిలీమీటర్ల వర్షపాతం నమోదు...**

జిల్లా వ్యాప్తంగా మిచౌంగ్ తుఫాన్ కారణంగా సగటున 175.6 మిల్లిమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలో బుధవారం కురిసిన వర్షపాతం వివరాలు మండలాల వారీగా ఇలా ఉన్నాయి... కరకగూడెంలో 73.6, పినపాకలో 108.6, చర్లలో 88.4, దుమ్ముగూడెంలో 126.8, అశ్వాపురంలో 206.2, మణుగూరులో 131.8, ఆళ్లపల్లిలో 86.6, గుండాలలో 78.8, ఇల్లెందులో 69.6, టేకులపల్లిలో 154.6, జూలూరుపాడు 200.2, చండ్రుగొండలో 232.0, అన్నపురెడ్డిపల్లి 215.4, చుంచుపల్లిలో 173.2, సుజాతనగర్‌లో 175.8, కొత్తగూడెంలో 230.0, లక్ష్మీదేవిపల్లిలో 182.0, పాల్వంచలో 264.4, బూర్గంపాడులో 191.8, భద్రాచలంలో 159.8, ములకలపల్లిలో 206.4, దమ్మపేటలో 285.4, అశ్వారావుపేటలో 372.4 మిల్లిమీటర్ల వర్షం కురిసింది. జిల్లాలో మొత్తం 4038.8 మిల్లిమీటర్ల వర్షపాతం నమోదు కాగా సగటున 175.6 మిల్లిమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది.

- భారీ వర్షాల కారణంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో బ్లాక్ అయిన రోడ్ల వివరాలు...

1. అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వాగు ఒడ్డుగూడెం వద్దవాగు రోడ్డుపై సుమారుగా 5 అడుగులపైన ప్రవహిస్తుంది.
2. అశ్వారావుపేట దొంతికుంట చెరువు వరద నీరు ఇండ్లలోకి చేరాయి.
3. అశ్వారావుపేట ఊట్లపల్లి గ్రామంలోకి భారీగా నీరు చేరాయి.
4. కొత్తగూడెం నుంచి పెనుబల్లి రోడ్డుపై ఒక అడుగు ఎత్తులో నీరు ప్రవహిస్తున్నాయి. రాకపోకలు నిషేదించారు.
5. దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నాచారం - నాగుపల్లి వెళ్లే రోడ్డుపై మల్లెపూలవాగు ప్రవహించడంతో రాకపోకలు బంద్ అయ్యాయి.
6. దమ్మపేట మండలం మొద్దులగూడెం వద్ద రోడ్డుపై 2 అడుగులు పైన నీరు ప్రవహిస్తున్నందున రాకపోకలు నిషేదించారు.
7. దమ్మపేట పేరంటాల చెరువు వద్ద రోడ్డుపై 2 అడుగులు పైన నీరు ప్రవహిస్తున్నందున రాకపోకలు నిషేదించారు.
8. దమ్మపేట గణేష్‌పాడు నుంచి నాచారం దగ్గర రోడ్డుపై 2 అడుగుల పైన నీరు వస్తుంది. రాకపోకలు నిషేదించారు.
9. చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చింతలచెరువు వద్ద (జీవీ మాల్) రోడ్డుపై 2 అడుగుల పైన నీరు నిలిచింది.
10. సుజాతనగర్ మండలం లక్ష్మీపురం గ్రామం వద్ద ఉన్న వాగు పొంగి ప్రవహిస్తుంది. రాకపోకలు నిలిపివేశారు.
11. జూలూరుపాడు - కాకర్ల నుంచి అనంతారం వెళ్లే రోడ్డుపై ఒక అడుగుపైన నీరు ప్రవహించడంతో రాకపోకలు బంద్ చేశారు.
12. జూలూరుపాడు మండలం పడమటినర్సాపురం నుంచి బేతాలపాడు రోడ్డుపై ఒక అడుగుపైన ప్రవహం ఉండటంతో రాకపోకలు నిషేదించారు.
13. చంద్రుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాల్యతండా నుంచి పోకలగూడెం వెళ్లే రహదారిలో నీరు ప్రవహించడంతో రాకపోకలు నిషేదించారు.
14. పాల్వంచ కిన్నెరసానికి భారీగా వరదనీరు చేరుతుండటంతో ప్రాజెక్టు రెండు గేట్లు ఎత్తి వేయడం వల్ల రాజాపురం నుంచి యానంబైలు రహదారిపై 4 అడుగుల ఎత్తున నీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలు బంద్
15. ములకలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చాపరాలపలిలన నుంచి కుమ్మరిపాడు వెళ్లే దారిలో బ్రిడ్జి వద్ద రహదారిపై 3 అడుగుల మేర నీరు ప్రవహిస్తున్నందున రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.
16. ములకలపల్లి ముత్యాలంపాడు బ్రిడ్జి వద్ద రహదారిపై 3 అడుగుల మేర నీరు ప్రవహిస్తున్నందున రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.
17. అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని అశ్వాపురం నుంచి గొందిగూడెం వెళ్లే దారిలో ఇసుక వాగు ఉధృతితో రాకపోకలు బంద్.

## ఇంటి గోడ కూలి దంపతులు మృతి

**నేలకొండపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:**

మిచౌంగ్ తుపాన్ కారణంగా జోరుగా కురుస్తున్న వర్షాల వలన చెరువుమాధారం గ్రామంలో మంగళవారం రాత్రి ఒక ఇంటి గోడ కూలి మీదపడటంతో భార్య, భర్త (దంపతులు) ఇరువురు మృతి చెందారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. చెరువుమాధారం గ్రామంకు చెందిన నూకతోటి పుల్లారావు (45), లక్ష్మి (42) దంపతులు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తోన్నారు. గ్రామంలోని మట్టి గోడలతో ఉన్న పాత ఇంట్లో వారు నివసిస్తున్నారు. వీరికి పిల్లలు లేరు. జోరుగా కురుస్తున్న వర్షం వలన ఇంటి గోడలు బాగా నాని కూలి ఇంట్లో నిద్రిస్తున్న వారి పైన పడ్డాయి. భారీ శబ్దం రావడంతో స్థానికులు అక్కడికి చేరుకుని మట్టి పెళ్లలు తొలగించారు. మట్టి పెళ్లల క్రింద ఉన్న దంపతులు విగతజీవులై ఉన్నారు. దీంతో విషయం తెలుసుకున్న నేలకొండపల్లి పోలీసులు సంఘటనా స్థలంకు చేరుకుని ఇరువురి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ హస్పిటల్‌కు తరలించి కేసు నమోదు చేసారు. నిద్రావస్థలోనే దంపతులు ఇరువురు మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయలు నెలకొన్నాయి. దంపతుల మృతి సమాచారం తెల్సిన వెంటనే స్థానిక పాలేరు శాసనసభ్యుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకరరెడ్డి బుధవారం చెరువుమాధారం గ్రామంను సందర్శించి మృతుల భౌతికకాయం వద్ద నివాళులు అర్పించారు. అప్పటికప్పుడు మృతుల దహన ఖర్చుల నిమిత్తం రూ.లక్ష నగదును ఆయన అందచేసారు. మృతుల కుటుంబానికి ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాసరెడ్డి అండగా ఉంటారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, కనమర్లపూడి రాము, ఈవూరి శ్రీనివాసరెడ్డి, కృష్ణారెడ్డి, చంద్రారెడ్డి, మరికంటి రమేష్, చెరువుమాధారం గ్రామ సర్పంచ్ ఈవూరి సుజాత, ఎంపిటిసి మెంబర్ కనమర్లపూడి పుష్పలత, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నీట మునిగిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లు


**- 40 కుటుంబాల వారిని పునరావాస కేంద్రాలకు తరలించిన ఎస్సై, డీటీ**

**చంద్రుగొండ, డిసెంబర్ 6 - ప్రభాతవార్త:**



చంద్రుగొండ మండలంలోని చంద్రుగొండ పంచాయతీ శివారు జాతీయ రహదారి పక్కన పేదల కోసం నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో 40 కుటుం బాల వారు నివసిస్తున్నారు. గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ నుంచి వరద పెరగడంతో సీతాయిగూడెం ప్రాజెక్టు నుంచి భారీగా వరదనీరు బయటకు రావడంతో చంద్రుగొండ, తిప్పనపల్లి గ్రామాల మధ్యన ఉన్న ఎదుళ్ల వాగు ఉప్పొంగి ప్రవహించడంతో వాగుకు ఆనుకొని ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లలోకి నీళ్లు చేరడంతో స్థానిక ఎస్సై రవి ఆధ్వర్యంలో హుటాహుటిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లు వద్దకు చేరుకొని పరిస్థితిని సమీక్షించి రెవెన్యూ అధికారులు డీటీ ప్రసన్న, సంబంధిత అధికారులతో సహాయంతో సుమారు 40 కుటుంబాల వారిని వాహానాలపై చంద్రుగొండలో పునరావాస కేంద్రాలకు తరలించారు. రైతు వేదికలో వసతి కలిపంచారు. వారికి కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించారు.

# అన్నదాత ఆశలపై నీళ్ళు చల్లిన తుఫాన్



**చెరువులను తలపిస్తున్న రహదారులు**

**స్తంభించిన జన జీవనం**

**పెదవాగు ప్రాజెక్టు గేటు ఎత్తివేత**

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:**

బంగాళఖాతంలో ఏర్పడ్డ మిచౌంగ్ తుఫాన్ ప్రభావంగా గత మూడు రోజులుగా అశ్వారావుపేట మండల వ్యాప్తంగా విస్తారంగా పడ్డాయి. మంగళవారం రాత్రి కుండపోతగా వర్షం పడటంతో రహదారులు చెరువులను తలపించాయి. తుఫాన్ ప్రభావంతో పడిన వర్షాలు అన్నదాతల ఆశలపై నీళ్ళు చల్లింది. ఇప్పటికే కోసిన వరి పనలు పొలాల్లో ఉండటంతో అవి తడిసి పోయాయి. మరికొన్ని పొట్ట దశలో పొలాల్లోనే ఉండగా అవి నీట మునిగాయి. మరికొన్ని ధాన్యం కొనుగోల కేంద్రాల వద్ద తడుస్తుండగా రైతులు బరకాలు కప్పుతూ కాపాడుకునే ప్రయత్నం చేసినప్పటికి చుట్టూ నీరు చేరి నానిపోయాయి. రాత్రి విస్తారంగా ఈదురు గాలులు వీయడంతో దాని ప్రభావానికి పలు పంటలు నేలవాలాయి. పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయి. మండలంలో సాగులో ఉన్న వరితో పాటు అరటి, కాకర, మొక్కజొన్న, వేరుశనగ, మిర్చి, పత్తి, పొగాకు పంటలు బాగా దెబ్బతిన్నాయి. వరద ప్రవాహానికి వేరుశనగ పంట కొట్టుకుపోగా మరికొన్ని చోట్ల పొలంలో ఇసుక మేటలు వేసింది. ఈదురు గాలులకు అరటి, వరి పనలు, మొక్కజొన్న పంటలు నేలవాలాయి. కాకర పిందెళ్ళు పడిపోయాయి. పలు పంటలు నీట మునిగాయి. ఈక్రమంలో మండల వ్యాప్తంగా రైతులు సాగు చేస్తున్న పంటలకు భాగా నష్టం వాటిల్లిందనే చెప్పవచ్చు. దీంతో ఆరుకాలం కష్టపడి చేతికి అందివచ్చే సమయంలో తుఫాన్ రూపంలో పంటను నాశనం చేయడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురౌతున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తూనే ఉన్న నేపధ్యంలో పలుచోట్ల జన జీవనం స్తంభించిపోయింది. మండలంలోని నారంవారిగూడెం నుండి అచ్యుతాపురం వెళ్ళు మార్గంలో గల వాగు పొంగి ప్రవహిస్తుండటంతో ఆ ప్రాంతంలో అక్కడ రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రజా రవాణాకు అంతరాయం ఏర్పడింది. పెదవాగు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరుకోవడంతో అధికారులు బుధవారం తెల్లవారుజామున గేట్ నెంబర్2ని ఎత్తి దాదాపు 4028 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. మండలంలోని గోపాలపురం వద్ద ఈదురు గాలులతో తాటిచెట్టు రేకుల షెడ్డుపై పడటంతో రేకుల షెడ్డు ధ్వంసం అయింది. అదే సమయంలో షెడ్డులో ఉన్న మహిళ ఆమె ఇద్దరు చిన్నపిల్లలు ప్రమాదం నుండిబయటపడ్డారు. వినాయకపురంలో ఫీడర్‌లో విద్యుత్ స్తంభాలు ఈదురు గాలల ధాటికి నేలవాలాయి. దీంతో అక్కడ విద్యుత్ అంతరాయం ఏర్పడింది. అంతే కాకుండా చుట్టుపక్కల గ్రామాల్లో రహదారులు అర్ధరాత్రి సమయంలో ఏరులను తలపించి వరద నీరు ప్రవహించడంతో రోడ్లు చాలా చోట్ల కొట్టుకుపోయాయి. పలుచోట్ల వృక్షాలు కూలిపోయాయి. మండల కేంద్రం అశ్వారావుపేటలోని సంతమార్కెట్ ప్రాంగణం, గౌడ బజార్, వడ్డెర బజార్ తదితర ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఈక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, సర్పంచ్ అట్టం రమ్య, ఇఒ హరికృష్ణల ఆధ్వర్యంలో జెసిబిల సహాయంతో నీటిని పక్కకు తరలింపచేసే పనులు చేపట్టారు. స్థానిక భద్రాచలం రోడ్డులో సెంట్రల్ లైటింగ్ పనులు జరుగుతుండగా రహదారి సైడ్ బర్మ్ పనులు చేసిన నేపధ్యంలో వేసిన గ్రావెల్ వరద తాకిడికి కొంతమేర కొట్టుకుపోయాయి. సంత ప్రాంగణం నీట మునగ్గా సమీపంలో దుప్పట్లు, రగ్గులు అమ్ముకునే మూడు పాకలు నీట మునిగాయి. దీంతో దుప్పట్లు తడిచిపోవడంతో సదరు వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. దాదాపు రూ.3లక్షల సరుకు నష్టం జరిగిందని వారు వాపోయారు. తుఫాన్ ప్రభావంతో మండలంలో వేరుశనగ 800 ఎకరాల్లో, వరి 500ల ఎకరాల్లో, మొక్కజొన్న 100 ఎకరాల్లో, వర్జీనియా పొగాకు 50 నుండి 100 ఎకరాల్లో, మిర్చి 100 ఎకరాల్లో, అరటి 50 ఎకరాల్లో, కాకర 30 ఎకరాల్లో రైతులకు నష్టం జరిగినట్లు అధికారుల ప్రాథమిక అంచనా. ఇదిలా ఉండగా మండలంలోని వేదాంతపురం గ్రామంలో ఓ 9 కుటుంబాలకు చెందిన గృహాలు నీట మునిగి వారి గృహాలు ప్రమాదకరంగా ఉండటంతో గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో ఆ కుటుంబాల వారికి పునరావాస కేంద్రం ఏర్పాటు చేశారు. ఏది ఏమైనా తుఫాన్ ప్రభావంతో పడిన అకాల వర్షాలు మండలంలో భారీ నష్టం వాటిల్లింది.





# చేతికి వస్తది అనుకుంటే నేలమట్టమైంది

## తలలు పట్టుకున్న రైతులు

*బయ్యారం డిసెంబరు 6(ప్రభాతవార్త)*

వారంరోజుల్లో పూర్తిగా వరికోతలు ముగిసే సమయంలోనే మిచౌంగ్ తుపాన్ రావడంతో చేతికివస్తది అనుకున్న వరిపంట కండ్లముందే నేలమట్టం కావడంతో రైతులు లబోదిబో అంటూ విలపిస్తున్నారు. బయ్యారం మండలంలోని బయ్యారం పెద్దచెరువు కింద 15 వేల ఎకరాలు అట్లనే గార్ల చెరువు కింద5వేల ఎకరాలు వరిపంట వెయ్యగా పంట దిగుబడి కూడా బాగానే ఉంది రైతుల్లో కొంతఅనందం కన్పించగా తుపాన్‌తో రైతుల గుండెపగిలింది. అనేకమంది రైతులు అప్పులు తెచ్చిపంటలు పడింస్తే నోటికాడికి వచ్చిన పంట తుపాన్‌దెబ్బంతో చేతికి రాకుండా పోతుంటే రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మూడు రోజులుగా ఎడతెరిపి లేని వాన అపై ఈదురుగాలులకు వరి నేలకు వరిగింది. వరికంకులు బరువుగా ఉండటం గాలి వేగంగా రావడంతో నేలను సరుస్తుకుంది. మానుకోట జిల్లాలోనే బయ్యారం దాన్యాగారంగా ఉంది. కాని





ఈసారి ఈ తుపాన్ వల్ల ఈ ప్రాంతంలోని కూలీలకు పనిదొరకకుండా పోయ్యింది. రైతులు అప్పులపాలవుతరు. కోతమిషన్లకు కూడానష్టమే దాదాపుగా కోట్లరూపాయల పంట నష్టం జరిగింది. ఈలాంటి సమయంలో ప్రభుత్వం ముందుకు వచ్చి పంట నష్టంను అంచనావేసి రైతులనుఅదుకోవాల్సిన బాద్యత ఉంది . పాలకులు అలా నడుస్తారో లేదంటే గత పాలకుల దారిలోనే నడిచి పంటనష్టం ఇవ్వరో చూడాలి. కాని ఈ తుపాన్ వల్ల అన్న దాత నడివిరిగింది. మిర్చి తోటలకుకూడా నష్టం వాటిల్లింది ఈదురుగాలులకునేలకు వరిగాయి.

గెలిచినోళ్లు రాలే..ఓడినోళ్లురాలే

కోట్లాది రూపాయల వరిపంట నేలపాలైనా, నేటి గెలిచిన పార్టీ నాయకులు రాలేదు అట్లనే ఓడిపోయిన నేతలు కూడా ఇటువైపుగా కన్నెతి చూడలేదు. ఇదే సమయంలో ఎన్నికలు ఉండిఉంటె పోటీలు పడి రావడమేగాక మా ప్రభుత్వం వచ్చిన వెంటనే అదుకుంటామని చెప్పి ఓట్లు దండుకునే వారు కాని ఓట్లపండుగపూర్తి అయినతర్వాత ఈ తుపాన్ రావడం కూడా రైతులకు నష్టమే జరిగింది. కష్టాల్లో ఉన్న రైతులకు తాము ఉన్నాముఅనే భరోసా ఇచ్చె నేతలు ఇటువైపుగా రాలేదు. పాలకులురాకపోయినా ప్రతిపక్షనేతలువచ్చి మా తరుపున నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చెయ్యడం కోసమైనా రావాలని రైతులు కోరుతున్నారు.

## ప్రపంచ మేధావి అంబేద్కర్

*మహబూబాబాద్,డిసెంబర్6,ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి స్థానిక కోర్టు ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో 140కోట్ల జనాభా ఎలాంటి కొట్లాట లేకుండా దూరదృష్టితో ప్రజలందరు సమానంగా జీవించాలనే సంకల్పంతో ఆనాడు భారత రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. దాదాపు 70సంవత్సరాలుగా ఎలాంటి ఒడిదొడుకులు లేకుండా సమాజాలు నిర్మితమవుతున్నాయని ఏ ఇనిస్టిట్యూట్‌కు ఏం కావాలో, ఆర్థిక అసమానతలు, కులమతాలకు అతీతంగా ఉండేలా 100ఏళ్లకు ముందుగానే ఆలోచించి భారత రాజ్యాంగాన్ని రచించాడన్నారు. అట్టడుగు బలహీన వర్గాలకు అండగా భారత రాజ్యాంగాన్ని నిర్మించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు. ప్రముఖ న్యాయవాది, ఆర్థికశాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అని అంటరానితనం, కులనిర్మూలన కోసం ఎంతో కృషిచేశాడన్నారు. అంబేద్కర్ అందరివాడని ఏ ఒక్క వర్గానికి సొంతం కాదని ప్రపంచ మేధావి అని కొనియాడారు. అంబేద్కర్ 1956నంబర్6న మరణించాడని అతని ఆశయాలను మనమందరం ముందుకు తీసుకెళ్లాలన్నారు. మున్సిపాలిటి కేంద్రంలో అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని



తయారుచేయడంలో పాలకమండలి అందరు సహకరించారని వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కామ సంజీవరావు, బిఆర్‌ఎస్ వార్డు కౌన్సిలర్‌లు మార్నేని వెంకన్న, బొనగిరి గోపిరత్నం గంగాధర్, గోపి, అంబేద్కర్ సంఘం సభ్యులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

----

# వివక్షతలేని సమాజ నిర్మాణమే అంబేద్కర్ ఆశయం

*కురవి,డిసెంబర్6,ప్రభాతవార్త*

వివక్షత, అసమానతలు లేని భారత్‌గా రూపుదిద్దుకోవడమే అంబేద్కర్ ఆశయమని అందుకోసం తన జీవితాన్ని దారపోసిన మహనీయుడు అంబేద్కర్ అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రజాస్వామ్య రక్షణ కోసం హక్కులను పొందుపర్చిన నవయుగ వైతాళికుడు అంబేద్కర్ అన్నారు. సామాజిక న్యాయం అందని ద్రాక్షగానే మిగిలిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న, కన్న వెంకన్న, తురక రమేష్, నాగేశ్వర్‌రావు, అప్పాల



వెంకన్న, బొల్లం ఉప్పలయ్య, అనిల్, విజయ్ పాల్గొన్నారు.

## అపరమేధావి బి.ఆర్ అంబేద్కర్

*మహబూబాబాద్*

*నెహ్రూసెంటర్,డిసెంబర్6,ప్రభాతవార్త*

డాక్టరన బి.ఆర్ అంబేద్కర్ అపర మేధావి అని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. బుధవారం కోర్టు ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా



నివాళులుఅర్పించారు. అంటరాని తనం, అసమానతలు, వివక్షతలపై అలుపెరుగని పోరాటం చేసి అనునిత్యం పరితపించిన గొప్పవ్యక్తి అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగంలో అట్టడుగు జాతి వారికి కూడా సముచిత స్థానం కల్పించారన్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని నేటి యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోతురాజు, బెల్లంకొండ శ్రీనివాస్, మాలోతు నరేష్, లింగాల వీరభద్రం, రాము, కోడిశ్రీను, దిలీప్, రమేష్, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

-----

# రాకపోకలు సాగించకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

*గార్ల, డిసెంబర్6 ప్రభాతవార్త:*

మిచౌంగ్ తుఫాన్ కారణంగా అకాలంగా కురుస్తున్న వర్షాలు, ఈదురుగాలులకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పాఖాలయేటి ఉధృతి పెరగవచ్చని చెక్‌డ్యాంపై నుండి సమీప గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించకుండా తగుచర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్ జి పాటిల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. రాంపురం సమీపంలో ప్రవహిస్తున్న పాఖాల యేటి చెక్‌డ్యాంను పోలీస్ అధికారులతో కలిసి సందర్శించారు. తుఫాన్ వలన మోస్తరుగా కురుస్తున్న అకాల వర్షాలకు వాగుల్లో, కుంటలలో నీరుచేరి ఉధృతంగా ప్రవహిస్తాన్నాయని పాఖాలయేటికి ఏసమయంలోనైనా వరద తాకిడి ఉండవచ్చని సూచించారు. రాంపురం, మద్దివంచ పంచాయి తీల పరిధి గ్రామాల ప్రజలు చెక్‌డ్యాం మీదుగా రాక పోకలు చేయకుండా భారికేడ్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి రాకపోకలు నిలిపివే యాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటు అత్యవసర సమయంలో



హెల్ప్‌లైన్ నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. విద్యుత్‌శాఖ అధికారులు కూడ అందుబాటులో ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిఎస్పి సత్యనారాయణ, గార్ల బయ్యారం సిఐ బాబురావు, గార్ల ఎస్సై బాణోత్ వెంకన్న, తదితరులు ఆయన వెంటున్నారు.

# నేరాలు-దారుణాలు

## పురుగుల మందు తాగి వివాహిత మృతి

*కారేపలి, డిసెంబర్ 6, ప్రభాతవార్త :*



క్షణికావేశంలో పురుగుల మందు తాగి వివాహిత మృతి చెందిన సంఘటన సింగరేణి మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని గోవిందతండాకు చెందిన బర్మావత్ మీనా (35) భర్త పేరు హరి, వీరికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. హర్సిత, బిందు, బార్యాభర్తల మధ్య ఘర్షణతో క్షణికావేశంలో మీనా పురుగు మందు తాగడంతో ఖమ్మం కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. మీనా చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి 9గంటల సమయంలో మృతి చెందగా బుధవారం మృతురాలి సోదరుడు కేలోతు బాలాజీ సోదరి మరణంపై ఏలాంటి అనుమానం లేదని క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడిందని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామారావు తెలిపారు.

## తుపాన్ దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


*నేలకొండపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*



మిచౌంగ్ తుపాన్ దృష్టా ్య రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం ఆర్‌డివో గణేష్ వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంను ఆయన సందర్శించారు. కార్యాలయంలోని రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌డివో గణేష్ మాట్లాడుతూ తుపాన్ నేపథ్యంలో అధికారులు అందుబాటులో ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ఆర్ఐ మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

## మంగాపురం మాజీ సర్పంచ్ సీతారాములు మృతి

*నేలకొండపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*



మంగాపురం గ్రామ మాజీ సర్పంచ్ ఇస్లావత్ సీతారాములు (93) బుధవారం మృతి చెందారు. గత కొంత కాలంగా సీతారాములు అనారోగ్యంతో బాధపడుతున్నారు. మృతుడు సీతారాములుకు భార్య, ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. సీతారామలు మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేసారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

*పాల్వంచ క్రైం, డిసెంబర్ 6 - ప్రభాతవార్త:*

భార్యాభర్తల మధ్య గొడవల కారణంగా గుర్తు తెలియని పురుగుల మందు సేవించి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. మృతుడి తల్లి చుక్కమ్మ ఫిర్యాదు మేరకు... పాల్వంచ మండలం కారేగట్టు గ్రామానికి చెందిన గొత్తికోయ మడకం పెద్ద దేవ(23)కు సారేకల్లు గ్రామానికి చెందిన దేవితో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. క్షణికావేశంలో పురుగుల మందు సేవించడంతో వెంటనే పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెంకు పంపించారు. చికిత్స చేయిస్తుండగా బుధవారం అర్ధరాత్రి మృతిచెందాడు. తన కుమారుడి మృతిపై ఎలాంటి అనుమానం లేదని, విచారించి న్యాయం చేయాలని కోరారు. ఏఎస్సై సుధాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గంజాయి అక్రమ రవాణా కేసులో వ్యక్తికి జైలుశిక్ష

*కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 6 - ప్రభాతవార్త:*

అక్రమ గంజాయి రవాణా కేసులో వ్యక్తికి 12 సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తూ జిల్లా జడ్జి శ్యాంశ్రీ తీర్పు చెప్పారు. 10.7.2020న భద్రాచలంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా వరంగల్‌కు చెందిన తోకల కుమారస్వామి ఒరిస్సా రాష్ట్రంలో గుర్తు తెలియని వ్యక్తుల నుంచి 219 కేజీల గంజాయిని హైదరాబాద్‌లో విక్రయించేందుకు తీసుకెళ్తుండగా పోలీసులకు చిక్కాడు. అప్పటి సీఐ, ప్రస్తుత సీఐలు పూర్తి విచారణ జరిపి దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఐదుగురు సాక్షుల విచారణ అనంతరం తోకల కుమారస్వామిపై నేరం రుజువు కావడంతో 12 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఏపీపీ రావి విజయకుమార్ వాదించారు.

# రైతుకు ఎంత కష్టం -భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు

## సున్నంబట్టి వద్ద ప్రధాన రహదారిపైకి వరద నీరు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

రైతులకు ఎంత కష్టం వచ్చింది. రైతుల కష్టాలు తీర్చే నాధుడే లేడా .. ఆ భగవంతుడే మాకు దిక్కు అని, దిక్కుతోచని స్థితిలో రైతాంగం ఉంది. మిచౌంగ్ తుఫాన్ ప్రభావం దుమ్ముగూడెం మండలంలో భారీ నష్టాన్నే మిగిల్చింది. గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు వరి, పత్తి, మిర్చి పంటలు దెబ్బతిన్నాయి. అకస్మాత్తుగా వచ్చిన గాలి, వాన భీభత్సానికి చేతికి



అందివచ్చిన పంటలు నేలకు ఒరిగాయి. తమ కళ్ళముందే పంటలు నీటిలో మునిగి పంటలపైన వర్షపు నీరు ప్రవహిస్తుంటే రైతులు గుండెలు బాదుకున్నారు. అనేక బాధలు పడి అప్పులు చేసి



కష్టపడి పంటలు పండించి కొన్ని రోజుల్లో పంటలు చేతికి అంది వచ్చే రోజుల్లో వరుణుడి రూపంలో కలిగించిన భారీ నష్టాన్ని చూసి గుండెలు బాధుకుంటున్నారు. మమ్మల్ని ఆదుకునే నాధుడు ఎవరా అని ఎదురుచూస్తున్నారు. ఇటీవల రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగి కొత్త ప్రభుత్వం ఏర్పాటు అవుతున్న తరుణంలో రైతులకు భరోసా ఇచ్చే నాధుడి కోసం రైతాంగం ఎదురుచూస్తున్నారు. దుమ్ముగూడెం మండలంలోని వరి, పత్తి, మిరప పంటలకు ఈ వర్షం నష్టాన్ని కలిగించింది. పంట నష్ట పరిహారాన్ని అధికారులు అంచనా వేసి రైతాంగానికి నష్టపరిహారం అందేలా చర్యలు చేపట్టాలని పలు రాజకీయ పార్టీలు, సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సున్నంబట్టి గ్రామానికి వెళ్ళే ప్రధాన రహదారిపైకి భారీగా వరద నీరు



చేరింది. దీంతో మండల కేంద్రానికి సున్నంబట్టి గ్రామానికి రాకపోకలు తెగిపోయాయి. సున్నంబట్టి గ్రామరహదారిపైకి చేరిన వరద నీటిని పరిశీలించడానికి స్థానిక ఎంపీడీవో ముత్యాలరావు, బుధవారం సున్నంబట్టి గ్రామాన్ని సందర్శించి వాగు ఉధృతిని పరిశీలించారు. వాగు ఉధృతి తగ్గే వరకు గ్రామస్తులు ఎవ్వరూ వాగును దాటేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు. దుమ్ముగూడెం పోలీసులు వాగు వద్ద బారికేడ్లను ఏర్పాటు చేసి వాగుపై రాకపోకలను నిలిపివేశారు. ఇదిలా ఉండగా గంగోలు, బుర్రవేముల గ్రామసమీపంలో ఉన్న గంగోలు చెరువు పూర్తిగా వరద నీటితో నిండి అలుగు పారి ఉధృతంగా ప్రవహిస్తుంది. అలాగే మండలంలోని చెరువులు, వాగులు, వంకల్లో భారీగా వరద నీరు చేరింది.

## తుఫానుతో చేతికొచ్చిన పంట నీళ్ల పాలు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

మిచౌంగ్ తుఫాన్‌తో రైతన్న దిగాలు చెందారు. అన్నదాతలను కుదేలు చేసింది. గత రెండు రోజులుగా ఎడతెరిపిలేకుండా ఈదురు గాలులు, వర్షాలతో రైతులు పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. అకాలంగా కురిసిన వర్షానికి రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి నీటిపాలైందని రైతుల లబోదిబోమంటున్నారు. అకాలవర్షానికి



మండలంలో వరిపంటతో పాటు మిర్చి, మినుము, పత్తి పంటలకు తీరనినష్టం జరిగిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. మండలంలో కిన్నెరసాని వాగు ఉధృతికి సమీపంలో ఉన్న వరిపొలాల్లోకి వరదనీరు చేరి నీట మునగడంతో పాటు ఈదురుగాలులు కారణంగా వరి నేలవాలింది. బూర్గంపహాడ్‌కు చెందిన కంకరాజుల పాండురంగారావు అనే రైతు 8 ఎకరాలు కౌలుకు తీసుకుని వరి సాగు చేయగా అకాలంగా కురిసిన వర్షానికి కిన్నెరసాని వాగు ఉధృతికి చేతికివచ్చిన పంట నీటమునగడంతో లబోదిబోమంటున్నాడు. అదే గ్రామానికి చెందిన గోనెల చిన్న వెంకటేశ్వర్లు అనే రైతు మూడెకరాల మిర్చి నీటమునగడంతో రైతు కంట కన్నీరే మిగిలింది. సిర్రా సోమయ్యకు చెందిన మూడెకరాల్లో మినుము పంట సాగు చేయగా ఈ అకాలవర్షానికి పంట పూర్తిగా నీటమునిగి భారీ నష్టం జరిగింది. అదే గ్రామానికి చెందిన రైతు బాసిపోయిన గంగరాజు 6 ఎకరాల్లో వరిసాగు చేపట్టగా చేతికి వచ్చిన పంట వరి నీళ్ల పాలయింది. మిర్చి, పత్తి తదితర పంటలు అకాలవర్షం కారణంగా దెబ్బతినడంతో పంటలు సాగుచేసిన రైతుల్లో ఆక్రందన, ఆందోళన



మిగిలింది. మండల వ్యాప్తంగా బూర్గంపహాడ్, టేకులచెరువు, మోరంపల్లి బంజర, లక్ష్మీపురం, పినపాక పట్టీనగర్, అంజనాపురం, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, పోలవరం, ఇరవెండి, మోతేపట్టీనగర్ తదితర గ్రామాల్లో అకాల వర్షానికి వరి, పత్తి, మిర్చి, మినుము పంటలు దెబ్బతిన్నాయి. ఇదిలా ఉండగా తుఫాను కారణంగా దెబ్బతిన్న పంటలను వ్యవసాయ శాఖ అధికారులు వర్షం తగ్గాక పంట నష్టం అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్లు తెలిపారు. రైతులు మాత్రం తుపాను కారణంగా వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని, నూతనంగా ఏర్పడబోయే ప్రభుత్వానికి వ్యవసాయ శాఖ అధికారులు నివేదించాలని వేడుకుంటున్నారు.

## శంకర్‌కు క్యాబినెట్ హోదా కల్పించాలి: పోగుల

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

నవంబర్ 30వ తారీకున జరిగినటువంటి సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ రజక కులానికి చెందినటువంటి షాద్‌నగర్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్‌కు క్యాబినెట్ హోదా కల్పించాలని పోగుల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం బూర్గంపహాడ్ మండలం సందేళ్ల రామాపురంలో జరిగినటువంటి రజక సంఘాల జేఏసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత పది సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ పరిపాలనలో ఒక రజకుడు కూడా ఎమ్మెల్యే సీటు కేటాయించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఒకరికి సీటు కేటాయించిందని షాద్‌నగర్ సీటు కేటాయించిందని, అధిక మెజారిటీతో శంకర్ గెలవడం జరిగిందని, రజక బీసీ సామాజిక వర్గానికి చెందినటువంటి శంకర్‌కు క్యాబినెట్ హోదా కల్పించాలని, బీసీ ఐక్యతను చాటాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐతం రాజుల ఉపేందర్, కణతాల వసంతరావు, పలువురు రజకులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*

డా.భీమ్‌రావు అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బుధవారం భద్రాచలం మండల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లోని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుంజా ధర్మారావు మాట్లాడుతూ .. డా.బీ.ఆర్.అంబేద్కర్‌మహానీయుడని, బోధించు, సమీకరించు, పోరాడు అనే నినాదంతో పనిచేసిన అనే ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోమన్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న మండల ఉపాధ్యక్షు దుముత్యాల శ్రీనివాస్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు దేవరపల్లి వెంకటేశ్వర్లు, కొంజర్ల ముక్తేశ్వరరావు, సూరత్ సుదర్శన్, అల్లాడి వెంకట సుబ్బారావు, సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు,



కనసానిశ్రీనివాస్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ములిశెట్టి నిఖిల్, యువ మోర్చా మండల అధ్యక్షుడు అన్నం హరీష్, తదితరులు పాల్గొన్నారు.




## పొదెం వీరయ్యకు సముచిత స్థానం కల్పించాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ఇటీవల జరిగిన భద్రాచలం అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్యకు కాంగ్రెస్ అధిష్టానం సముచితమైన స్థానం ఇవ్వాలని దుమ్ముగూడెం కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అద్యక్షుడు, సీనియర్ నాయకుడు బైరెడ్డి సీతారామారావు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో బీఆర్ఎస్ నాయకులు ఎన్ని ప్రలోభాలు పెట్టినా కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన నీతి, నిజాయతీ గల నాయకుడు పొదెం వీరయ్య అని అటువంటి నాయకుడు ఓటమి పాలవ్వడం దురదృష్టకరమని, కాంగ్రెస్ అధిష్టానం పొదెం వీరయ్య నిజాయతీని దృష్టిలో పెట్టుకుని సముచితమైన స్థానం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 40 సంవత్సరాల రాజకీయ చరిత్రలో కాంగ్రెస్ పార్టీలోనే ఉండి ప్రజలకు సేవ చేసిన నాయకుడు పొదెం వీరయ్య అని, మూడు సార్లు ఎమ్మెల్యేగా చేసిన అనుభవం ఉందని, పార్టీ పట్ల నిబద్ధత గల నాయకుడికి పార్టీ ఈ సమయంలో అండగా ఉండాలని ఆయన అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు.

## తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి




*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

గత రెండు రోజులుగా దుమ్ముగూడెం మండలంలో తుఫాన్ ప్రభావం వల్ల కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీయం పార్టీ నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య డిమాండ్ చేశారు. భారీగా నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేలు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అలాగే దుమ్ముగూడెం మండల టీడీపీ అధ్యక్షుడు కే.దామోదర్‌రావు మాట్లాడుతూ .. దుమ్ముగూడెం మండలంలో పత్తి, మిర్చి, వరి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వాలు ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఏఎస్పీ, ఏపీఎస్పీ డివిజన్ అధ్యక్షుడు మల్లుదొర మాట్లాడుతూ .. అప్పుల్లో కూరుకుపోయిన రైతాంగానికి తుఫాన్ రూపంలో భారీ నష్టం కలిగిందని, ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు నీట మునిగి రైతులకు కన్నీరు మిగిల్చిందని, నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలనిడిమాండ్ చేశారు.

## పంచాయతీకు మెటీరియల్ సరఫరా చేసే టెండర్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

*భద్రాచలం, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని గ్రామపంచాయతీకు 2023 -2024 సంవత్సరం నుండి 31.04.2023 వరకు పారిశుద్ధ్య మెటీరియల్, ఎలక్ట్రికల్ మెటీరియల్, నీటి సరఫరా మెటీరియల్ స్టేషనరీ, ఉత్సవములకు ట్రాక్టర్‌లు, డోజర్ జేసీబీ, ప్రొక్లైన్ (కిరాయికి) సప్ల చేయుటకు గాను ఈ నెల 18వ తేదీన ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు టెండర్‌లు వేయుటకు టెండర్‌దారుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఆసక్తి గల వారు పూర్తి వివరాల కొరకు పంచాయతీ కార్యాలయంలో సంప్రదించవచ్చునని తెలియజేశారు. వివరాలకు 9642324789,8639981478 నెంబర్‌లను సంప్రదించాల్సిందిగా సూచించారు.

# పంట పొలాలు పరిశీలించిన వ్యవసాధికారులు

*బోనకల్, డిసెంబర్ 06, (ప్రభాతవార్త*

మండల పరిధిలోని బోనకల్, రావినూతల, కలకోట, చిన్నబీరవల్లి, ముష్టికుంట్ల, లక్ష్మీపురం క్లస్టర్ పరిధిలోని గ్రామాల్లో తుఫాన్ ప్రభావం వల్ల ముంపునకు గురైన పంట పొలాలను వ్యవసాయధికారులు బుధవారం పరిశీలించారు. మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగ వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయాధికారి సర్వసుద్ధి సరితలు పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు.

వరి, పత్తి మిరప పైర్లలో నిలిచిన నీటిని కాల్వల ద్వారా బయటకు పంపే ఏర్పాటు చేసుకోవాలి. తుఫాన్ ప్రభావం వలన పంటలను కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా ఈ సమయంలో విత్తనాలు వేయడం, మందులు పిచికారి చేయడం, ఎరువులు వేయడం, వరి కోతలు చేపట్టడం వంటివి చేయకూడదు. వరికోత చేపట్టిన రైతులు ధాన్యాన్ని జాగ్రత్తగా సురక్షిత ప్రాంతానికి తరలించి, టార్పాలిన్ కవర్లతో కప్పి ధాన్యాన్ని భద్రపరుచుకోవాలిరైతులు అందరూ మొబైల్



ఫోన్‌లో దామిని యాప్ (మెరుపులు, ఉరుములు హెచ్చరించే యాప్) డౌన్‌లోడ్ చేసుకుని ముందుగానే వాతావరణ పరిస్థితులు తెలుసుకుని సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎర్రగుంట సాధన, ధారగాని కళ్యాణి, మరీదు త్రివేణి, పండగ అనూష, మురికిపూడి తేజ, నాగినేని నాగసాయి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

**అకాల వర్షాలకు పంటలు నేలపాలు**

మండల కేంద్రంలో మూడు రోజుల నుంచి



కురుస్తున్న వర్షాలకు గ్రామంలోని గుగులోత్ స్వామి అనే రైతు నాలుగు రోజుల క్రితం వరిపంట కోశాడు. అకాల వర్షానికి కోసిన వరి పంట పూర్తిగా నీటిలో మునిగి తడిసి ముద్దయి తీవ్ర నష్టం వాటిల్లింది. అదేవిధంగా గ్రామంలో అంతోటి రమేష్ అనే రైతుకోతకు వచ్చిన వరిపంట అకాల వర్షానికి నేల వాలడంతో పూర్తిగా నీటిలో మునిగి పోయింది. చేతికొచ్చిన పంట అకాల వర్షాలకు నేలపాలు అయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కాంగ్రెస్‌కు కంచుకోట అనంతగిరి గ్రామం

**పార్టీని బలోపేతం చేయడంలో దేగ కొండయ్య పాత్ర అమోఘం**

*అనంతగిరి, డిసెంబర్ 6 (ప్రభాతవార్త*

గత నెల 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నలమాద పద్మావతిరెడ్డి 58 వేల ఓట్ల మెజార్టీతో గెలిచిన సంగతి తెలిసిందే. అనంతగిరి మండలం నుండి 4697 ఓట్ల మెజార్టీ సాధించి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా నిలిచింది. 2014 నుండి కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని పార్టీని బలోపేతం చేయడంలో నాయకులు సఫలమయ్యారని చర్చించుకుంటున్నారు. అనంతగిరి మండల కేంద్రం నుండి కాంగ్రెస్ పార్టీకి 543 ఓట్ల మెజార్టీ రావడం విశేషం. అనంతగిరి గ్రామంలో పార్టీని బలోపేతం చేయడంలో దేగ కొండయ్య పాత్ర విశేషమైనదని గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు చెప్పుకుంటున్నారు. 2018 నుండి 2023 మధ్య అనేక రకాలైన ఇబ్బందులను ఎదుర్కొని అధికార పార్టీకి ఎదురొడ్డి నిలిచి దేగ కొండయ్య పార్టీని కాపాడుతూ కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకున్నాడని కార్యకర్తలు చెప్పడం విశేషం. 2018లో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2019లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున అనంతగిరి గ్రామంలో పోటీ చేసి ఓటమి పాలైనప్పటికీ కాంగ్రెస్ పార్టీపై ఉన్నటువంటి మమకారంతో ఎంపిటిసి ఎన్నికల్లో పాలవరం ఎంపిటిసి స్థానం నుండి తన భార్యను కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ



చేయించి ఓటమి పాలు కావడంతో ఆర్థికంగా భారీగా నష్టం వాటిల్లినప్పటికీ పార్టీని వీడకుండా ఉత్తమ్, పద్మావతిరెడ్డిలపై ఉన్న అభిమానంతో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో కీలకమైన పాత్రను పోషించి నవంబర్ 30న జరిగిన ఎన్నికల్లో మండలంలో తన గ్రామం నుండి అత్యధిక మెజార్టీని సాధించడంలో కీలకపాత్రను పోషించాడని గ్రామంలో కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.

## విద్యుత్ సమస్యతో సతమతం

*మునగాల, డిసెంబర్ 6 (ప్రభాతవార్త*

మండలంలో మిచౌంగ్ తుఫాన్ కారణంగా వోల్టేజి అప్ అండ్ డౌన్‌తో ప్రజలు సతమతమయ్యారు. ఇదిలా ఉంటే మంగళవారం రాత్రి తరుచు విద్యుత్ అంతరాయం వాటిల్లడం, ఒక్కసారిగా హై, లోవోల్టేజ్ సంబవించడంతో గ్రామంలోని పలువురు ఇళ్లలో విద్యుత్ సామాగ్రి దెబ్బతిన్నట్లు గ్రామస్తులు తెలిపారు. విద్యుత్ సమస్యతో సతమతమవుతున్న తరుణంలో తీవ్రస్థాయిలో అంతరాయం జరిగిందన్నారు. విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరాలో సమస్యలు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాలకు తరలించాలి

*నడిగూడెం, డిసెంబర్ 6 (ప్రభాతవార్త*

మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇంకా తుఫాన్ ప్రభావం ఉన్నందున కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఐకెపి కేంద్రాల్లో ధాన్యం ఉంటే తడవ కుండా చూడాలని, వెంటనే మార్కెట్‌కు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలో పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సతీష్ కుమార్, ఎంపిడివో సయ్యద్ ఇమామ్, ఎంపివో లింగారెడ్డి పాల్గొన్నారు.

## పాఠశాలల్లో సామాగ్రిని సరఫరా చేసేందుకు టెండర్‌ల ఆహ్వానం

*భద్రాచలం, (ప్రభాతవార్త :*

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలం పరిధి నందు 86 ఆశ్రమ పాఠశాలలకు, 17 గురుకుల పాఠశాలలకు మౌళిక వసతులు కల్పించుట కొరకు ఆసక్తి, అనుభవం కలిగిన సంస్థల నుండి టెండర్లు కోరుతున్నట్లు ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మౌళిక వసతులు అయిన ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు, కిటికిమెష్‌లు, టాయిలెట్ డోర్లు, మరమ్మత్తులు వంటి వాటి కొరకు టెండర్లు కోరుతున్నామని, ఆసక్తి గల టెండర్‌దారులు ఈ నెల 8వ తేదీ నుండి 12వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఇంజనీర్ కార్యనిర్వహక కార్యాలయం గిరిజన సంక్షేమ శాఖ ఐటిడిఏ భద్రాచలం నందు టెండర్ షెడ్యూల్ పొందవచ్చునని పేర్కొన్నారు. టెండర్‌దారులు వారి పేరు మీద ఎస్బీఐ, పీఏ ఐటిడిఏ భద్రాచలం బ్రాంచ్ నందు చెల్లుబాటు అయ్యే విధంగా డిమాండ్ డ్రాఫ్ట్ తీయాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం టాక్స్‌లు మినహాయించి చెల్లింపు విడుదల చేయబడునని తెలియజేశారు. పూర్తి చేసిన టెండర్ షెడ్యూల్ ఆఖరు తేదీ ఈ నెల 13వ తేదీన సాయంత్రం 5 గంటల లోపు ఇంజనీర్ కార్యనిర్వహక కార్యాలయం గిరిజన సంక్షేమ శాఖ ఐటిడిఏ భద్రాచలం నందు సమర్పించాలని తెలియజేశారు. టెండర్ బాక్స్‌ను ఈ నెల 14వ తేదీన ఉదయం 11 గంటలకు ప్రాజెక్టు అధికారి టెండర్‌దారుల సమక్షంలో తెరిచి తుది నిర్ణయం తీసుకోబడునని పేర్కొన్నారు.





## బోనకల్ ఎస్ఐకి సత్కారం



*బోనకల్, డిసెంబర్ 06, (ప్రభాతవార్త*

తెలంగాణలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బోనకల్ మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు శాంతి భద్రతలు సమస్య తలెత్తకుండా సమర్థవంతంగా నిర్వహించిన బోనకల్ ఎస్ఐ బి.సాయికుమార్, స్టేషన్ సిబ్బందిని బుధవారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోవిందాపురం (ఎ) సర్పంచ్ బాగం శ్రీనివాసరావు, బోనకల్ మండల కాంగ్రెస్ నాయకులు బాగం నాగేశ్వరరావు, గ్రామశాఖ అధ్యక్షులు బాగం పాపారావు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు సిపిఐ ఘన నివాళి



*బోనకల్, డిసెంబర్ 06, (ప్రభాతవార్త*

మండలంలోని రాయన్నపేట, కలకోట గ్రామాల్లో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమసమాజ స్వాప్నికుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతిని బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. సిపిఐ మండల, గ్రామ కమిటీల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు మాట్లాడుతూ అంబేద్కర్ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే నాలుగు స్థంభాలపై నిర్మించారన్నారు. అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం, భావప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ అని కొనియాడారు. సమసమాజ నిర్మాణంలో బాబా సాహెబ్ ప్రపంచ దేశాలు, ఐక్యరాజ్య సమితి సింబల్ ఆఫ్ నాలెడ్జ్‌గా గుర్తించారని తెలిపారు. పటిష్టమైన అతి పెద్దదైన భారత రాజ్యాంగాన్ని నేడు కేంద్ర ప్రభుత్వం మార్పు చేసేందుకు విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు బొమ్మినేని కొండల రావు, వల్లబోయిన వీరభద్రం, తోటపల్లి ఆనందరావు, తోటపల్లి సునీత, యంగల వెంకటేశ్వర్లు, కారుమంచి భూలక్ష్మి, ఎంఆర్‌పిఎస్ నాయకులు తోటపల్లి తిరుపతిరావు, బాబు, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

*బోనకల్, డిసెంబర్ 06, (ప్రభాతవార్త*

రెండు రోజులుగా కురిసిన తుఫాన్‌తో నష్టపోయిన మండల వరి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని మోటమర్రి, రాయన్నపేట, కలకోట గ్రామాల్లో సిపిఐ నాయకులు వంగాల కృష్ణతో కలిసి నష్టపోయిన పంటలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో వరిసాగు 500 ఎకరాలకు పైగా తుఫాన్‌తో నష్టపోయారన్నారు. నష్ట నివారణ చర్యల్లో భాగంగా వ్యవసాయాధికారులు పరిశీలించి ప్రభుత్వానికి త్వరితగతిన నివేదిక పంపించాలని కోరారు. నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరిసాగు రైతులు మరీదు నాగేశ్వరరావు, షేక్ సోందు సాహెబ్, కొప్పుస్వామి, సంగెపు నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.




# దళిత కాలనీ పేదలకు శాశ్వత గృహవసతి కల్పించాలి

**- నిర్వాసితులైన పేదలకు పునరావాస కేంద్రం ఏర్పాటు చేయాలి**



**చుంచుపల్లి, డిసెంబర్ 6 – ప్రభాతవార్త:**
మిచౌంగ్ తుఫాన్‌తో నిర్వాసితులుగా మారిన పాత కొత్తగూడెం దళిత కాలనీ కుటుంబాలకు శాశ్వత గృహవసతి కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. పట్టణ పరిధిలోని పాత కొత్తగూడెం దళిత కాలనీని బుధవారం ఆయన సందర్శించి బాధితులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాలుగు దశాబ్దాల క్రితం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పాత కొత్తగూడెం దళిత కుటుంబాలకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేసిందని, ఈ గృహాలు ప్రస్తుతం శిధిలావస్థకు చేరాయని, ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి నెలకొందని అన్నారు. దళిత పేదలు బిక్కుబిక్కు మంటూ కాలం గడపుతున్నారని అన్నారు. గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వీరిని పట్టించుకోలేదని విమర్శించారు. అనంతరం పెనుబల్లి గ్రామాన్ని సందర్శించి బ్రిడ్జి మునుగుతుండటంతో రాకపోకలు స్తంభించి గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గత ప్రభుత్వ హయాంలో ఈ సమస్యను అధికారులు, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పట్టించుకోలేదని అన్నారు. తక్షణమే బ్రిడ్జి నిర్మాణం చేపట్టి పెనుబల్లి ప్రజల ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట కంచర్ల జమలయ్య, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు,



పుట్టి భాగ్యలక్ష్మీ, కిలారు ప్రసాద్, రామారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## బహుజనుల అభివృద్ధికి పాటుపడదాం: సాబీర్‌పాషా

**కొత్తగూడెం, డిసెంబర్ 6 – ప్రభాతవార్త:**
అంబేద్కర్ ఆశయాలను సాదిద్దామని, బహుజనుల అభివృద్ధికి పాటుపడదామని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. పట్టణంలోని పోస్టాఫీస్ సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. భారతదేశ ప్రజల ఆర్థిక సామాజిక స్థితిగతులను మెరుగుపడాలని నాటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు. రాజ్యాంగ వ్యవస్థతో భారతదేశ పౌరులు తమకు ఉన్న హక్కులను కాపాడుకుంటున్నారన్నారు. ప్రపంచంలోనే భారతదేశ రాజ్యాంగ వ్యవస్థ చాలా పెద్దదని అన్నారు. ఈ కార్యక్రమంలో కూసపాటి శ్రీనివాస్, రిటైర్డ్ జీఎం ఆనందరావు, మంద హనుమంతు, ఆంతోటి నాగేశ్వరరావు, గిడ్ల పరంజ్యోతిరావు, బొంకూరి పరమేష్, రాజు, రఘునాథ్‌లు పాల్గొన్నారు.

## గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్ గెలుపు కోసం కృషి చేయాలి

**కొత్తగూడెం, డిసెంబర్ 6 – ప్రభాతవార్త:**



రాబోయూ యూనియన్ ఎన్నికల్లో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం గట్టి పోటీనిస్తూ ఏరియాలో గులాబీ జెండా ఎగిరేలా నాయకులందరూ ఐకమత్యంతో పనిచేసి యూనియన్ గెలుపొందేలా కృషి చేయాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అన్నారు. రామవరంలోని యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కోసం కార్మికులు, నాయకులు సాయశక్తులా కృషి చేయడం జరిగిందని, ప్రజా తీర్పును గౌరవిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, గోపు కుమారస్వామి, బూటిక రాజేశ్వరరావు, పిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, గౌస్, చెరిపల్లి నాగరాజు, ఎండీ సత్తార్‌పాషా, నటరాజ్, జల్లి కిరణ్, పోశం శ్రీనివాస్, సవీర్, తిరుపతి, వేణుగోపాల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదిగల ఛలో ఢిల్లీని విజయవంతం చేయండి



**చుంచుపల్లి, డిసెంబర్ 6 – ప్రభాతవార్త:**
మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధనే లక్ష్యంగా గత పది సంవత్సరాల నుంచి మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు పిడమర్తి రవి నాయకత్వంలో చదువుకున్న మాదిగ యువత, విద్యార్థులు పోరాడుతున్న విషయం తెలిసిందే అని జిల్లా మాదిగల జేఏసీ అధ్యక్షుడు మిడిదొడ్డి సంపత్ అన్నారు. గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం మాదిగల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించాయని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీల ఉమ్మడి రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం విభజించేలా రాష్ట్ర ప్రభుత్వాలకు హక్కును కల్పిస్తూ పార్లమెంట్‌లో చట్టం తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చింతల రాంబాబు, నాగెల్లి శ్రీను, దంసలపూడి రాము, బోయిన శ్రావణ్, లక్ష్మణ్, పెనిగపోగు లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ అంబేద్కర్ వర్ధంతి



**కొత్తగూడెం, డిసెంబర్ 6 – ప్రభాతవార్త:**
సమసమాజ స్థాపకుడు, బహుజన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని బీఎస్పీ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ గొప్ప ఆర్థిక వేత్త, న్యాయ కోవిధుడని, అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరు చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. భారత రాజ్యాంగానికి ముందు మనువాద సమాజంలో స్వేచ్ఛగా మంచినీళ్లు కూడా తాగే పరిస్థితి లేని, మనుషులుగా గుర్తింపు లేని వర్గాల ప్రజలను రాజ్యాధికారం వైపు నడిపించడం కోసం ఉన్నతమైన పదవుల్లో ఉంచడం కోసం తాను నిలువునా కొవ్వొత్తిలా కరుగుతూ అణగారిన వర్గాలను అధికారంలోకి ఉంచడం కోసం ఓటుహక్కు సాధించి మన విలువ పెంచిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, సాయి, శనిగరపు నిరంజన్‌కుమార్, నాగుల రవికుమార్, వంగా రవిశంకర్, వినయ్‌లు పాల్గొన్నారు.



## అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికలు అందించాలి : కొత్వాల

**పాల్వంచ, డిసెంబర్ 6 – ప్రభాతవార్త:**
అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేలా అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అధికారులను కోరారు. మండలంలోని దంతెలబోర ఎస్సీ కాలనీ, బంద్రుగొండ, సంగం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. వర్షాలతో నీట మునిగిన వరి పంటను, ఆరబోసిన ధాన్యం కుప్పలను, పడిపోయిన ఇంటిని, పాడైన మిర్చి తోటలను ఆయన పరిశీలించారు. మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్యలతో కలిసి పరిశీలించారు. వ్యవసాయ శాఖ ఏఈవో సత్యంకు పాడైన పంటలను చూఉపించారు. ఆరుగాలం పండించిన పంట నీటమునిగే సరికి రైతులు విలపిస్తున్నారని, అప్పుల్లో ఉన్న రైతుల పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా తయారైందన్నారు. అధికారులు తక్షణమే దెబ్బతిన్న నష్టాన్ని అంచనా వేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందా నాయక్, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, బర్ల వెంకటరమణ, శ్రీలత రెడ్డి, స్వాతిరెడ్డి, సతీస్, పిట్టల రామారావు, కందుకూరి రాము, చిరంజీవి, అంబేద్కర్, నాగేశ్వరరావు, రాంఒబాబు పాల్గొన్నారు.

# అన్ని వివరాలను హెచ్ఎంలు ఆన్‌లైన్‌లో పొందుపర్చాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 6 - ప్రభాతవార్త:**
జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఆధ్వర్యంలో అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు, అన్ని యాజమాన్యాల జిల్లా స్థాయి అధికారులతో యూడైస్ ప్లస్ డేటా ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ గురించి మీటింగ్ నిర్వహించారు. ఈసమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... అన్ని మండలాల ఎంఈవోలు, అన్ని యాజామాన్యల జిల్లా అధికారులకు సూచనలు చేస్తూ ప్రతీ పాఠశాలలో యూడైస్ ప్లస్ డేటా నిక్కచ్చిగా నమోదు చేయాలని, ఇటువంటి తారతమ్యాలు లేకుండా డేటా ఎంట్రీ చేయాలని అన్నారు. వందశాతం పాఠశాలను తనిఖీ చేసి హెచ్ఎంలు క్రోడీకరించిన డేటా సరి అయినదే అని చూసిన తర్వాత సంతకం చేసిన డేటా ఫార్మేట్‌ను మండల విద్యాశాఖ అదికారికి అందజేయాలని, మండల స్థాయిలో మండల విద్యాశాఖ అధికారులు 25 శాతం పాఠశాలలను ప్రతీ పాఠశాల తిరిగి క్షేత్రస్థాయిలో తిరిగి సరి చూడాలన్నారు. ఎటువంటి తప్పిదాలకు తావు లేకుండా ఖచ్చితంగా ఉన్నట్లే మండల స్థాయి నుంచి ఎంఈవోలు రిపోర్టు ఇవ్వాల్సి ఉంటుందని, అలాగే అన్ని యాజమాన్యాల జిల్లా అధికారులు కూడా తమతమ పరిధిలోని పాఠశాలలను ప్రతీరోజు డేటా ఎంట్రీ ఎలా చేస్తున్నారు అనే వివరాలు పరిశీలించాల్సిందిగా ఆదేశించారు. ఈ నెల 11వ తేదీన మరలా సమీక్ష ఉంటుందని, ప్రతీ ఒక్కరూ విధిగా ఎంట్రీ 12వ తేదీ నాటికి పూర్తి అయ్యేలాగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఈవో వెంకటేశ్వర చారీ, ప్లానింగ్‌కో ఆరినడనేటర్ సతీష్‌కుమార్, కో ఆర్డినేటర్లు నాగరాజశేఖర్, అన్నామణి, ఏపీవో రాజేష్‌కుమార్, టెక్నికల్ పర్సన్ మోహన్, మండల విద్యాశాఖ అధికారులు, అన్ని యాజమాన్యాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# కన్నుల పండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



# శాస్త్రోక్తంగా గోశాల ప్రారంభోత్సవ వేడుకలు



**ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా జరగనున్న వేడుకలు**

**-గోమాతలతో పాటు గోవర్ధనుడి దర్శనం**

**భద్రాచలం, ప్రభాతవార్త:**
మన్యంలో అనేక సేవా కార్యక్రమాలను చేస్తున్న సంస్థ అంటే శ్రీ నృసింహ సేవావాహిని సంస్థనే. గత సంవత్సరం వరదల సమయంలో సామాన్య ప్రజానీకంతో పాటు వరదల కారణంగా ఆహారం దొరకని స్థితిలో గోమాతల గోస చూసి చెలించి గోమాతను సంరక్షించాలని తలచి సుందరమైన గోశాలను నిర్మాణం చేసి గో రక్షణ కొరకు కంకణం కట్టుకున్నది. శ్రీ నృసింహా సేవా వాహిని సంస్థ అలానే 750 సంవత్సరాల నుండి తరతరాలుగా ఆరాధింపబడుతూ వస్తున్న కల్పవృక్ష నరసింహసాల గ్రామాన్ని కూడా భక్తుల సందర్శనార్ధం ఉంచడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ.. గోవు ప్రాముఖ్యతను లోకానికి చాటి చెప్పాలనే ఉద్దేశ్యంతో మన భద్రాద్రి దివ్య క్షేత్రంలో గో గోవింద కల్ప వృక్ష నరసింహ సాలగ్రామ ఆశ్రమాన్ని నిర్మించి ఐదు రోజులపాటు ఉత్సవాలు నిర్వహించనున్నామని, నేడు ఎంతోమంది భక్తులు సుదూర ప్రాంతాల నుండి విచ్చేసి స్వామివారిని గోమాతలను దర్శనం చేసుకున్నారని, అలానే కోదాడకు చెందిన జొన్నలగడ్డ రమణ స్వామి నరసింహ వేషదారణతో భక్తులను అలరింపజేశారు. అంతేకాకుండా గోకులంలో చిన్నారులు నాట్యాలతో భక్తులను ఓలలాడించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ శ్రీధర్ స్వామి, వేద పండితులు శ్రీనివాస్ శర్మ, నవీన్, పవన్ కుమార్ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.









## ఐఎల్‌పీఏ సభను విజయవంతం చేయండి

**కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 6 - ప్రభాతవార్త:**
ఈ నెల 10వ తేదీన హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ సైన్స్ అండ్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఆడిటోరియంలో మసబ్ ట్యాంక్ వద్ద జరిగే ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ మూడవ కన్వెన్షన్ సభను జయప్రదం చేయాలని ఐఎల్‌పీఏ బాధ్యులు భానుప్రియ, మారపాక రమేష్‌లు కోరారు. ఈ సందర్భంగా కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్, దుంద్ర రమేష్, కాసాని రమేష్, హరిప్రసాద్, గాజుల రాంమూర్తి, కిరణ్ ముదుల్కర్, చిరంజీవిరావు, లక్కినేని సత్యనారాయణ, అన్నపూర్ణ, దేవేందర్, రాధాకృష్ణ, మురళీ, రాంబాబు, గురుమూర్తి,న్యాయశ్రీ, మెండు రాజమల్లు పాల్గొన్నారు.

## ఓట్లు వేసిన ఉద్యోగ కార్మికులకు ధన్యవాదాలు

**కొత్తగూడెం, డిసెంబర్ 6 - ప్రభాతవార్త:**



సీపీఐ, కాంగ్రెస్ ఎమ్మెల్యే అబ్యర్థులకు ఓట్లు వేసిన ఉద్యోగ కార్మికులకు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నరాటి ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. బుధవారం కొత్తగూడెం ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మిఠాయిలు తినిపించుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వం హయాంలో కార్మిక వర్గంపై చిన్నచూపు చూసిందని, కనీస వేతనాలు ఇవ్వకుండా ఉద్యోగాలు పర్మినెంట్ చేయకుండా ఇబ్బందులు చేశారని, యావత్ కార్మిక ఉద్యోగ వర్గం కడుపు మంటతో ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారని, సీపీఐ, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగేష్, జమలయ్య, మల్లికార్జున్, యూసుఫ్, పోగుల కోగేశ్వరరావు, సత్తనపల్లి విజయలక్ష్మీ, నిర్మల పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**జూలూరుపాడు, డిసెంబర్ 6 - ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో బీఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూధన్‌రావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బలహీనవర్గాల పక్షాన పోరాడి భారత రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించిన మహనీయుడు అన్నారు. సమసమాజ స్థాపన కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేసి కుల రహిత సమాజాన్ని నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్వినేని పుల్లారావు, వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు, మోదుగు ఆదాం, సుగుణారావు, బానోతన హాతీరాం, కోట కుమార్‌లు పాల్గొన్నారు.

# తుఫాన్ తాకిడికి అన్నదాతలు విలవిల

**- అనర్నదాతలకు సూచనలు ఇస్తున్న అధికారులు**

**- పంటనష్టం కోట్లలో ఉండొచ్చంటూ అంచనా వేస్తున్న అధికారులు**



**చంద్రుగొండ, డిసెంబర్ 6 – ప్రభాతవార్త:**

జిల్లాలో గత మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా ఈదురు గాలులతో కూడిన కురుస్తున్న వర్షాలకు మండలంలోని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. వరికోస్తున్న సమయంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కోసిన ధాన్యం తడిసి అన్నదాతల కళ్లముందే కల్లాలపై తడిసి ముద్ద అవుతున్నా తీరును చూసి కనర్నీరు పెట్టుకుంటున్నారు. మరికొందరు కోత కోసేందుకు సిద్దమవుతున్న సమయంలో కూలీలు అందుబాటులో లేకపోవడం, అందుకు కావాల్సిన కోత మిషన్లు అందుబాటులో లేకపోవడంతో కురుస్తున్న భారీ వర్షానికి వరి పోఒలాలన్నీ నీటిలో మునిగి నేలమట్టమై నీటిలో పూర్తిగా మునిగిపోయి మండలంలోని గానుగపాడు, పోకలగూడెం, చంద్రుగొండ, రావికంపాడు, తిప్పనపల్లి, అయినపాలెం, సీతాయిగూడెం తదితర గ్రామాల్లో వరి పూర్తిగా నీటి పాలవడంతో అన్నదాతలు పంటలు కాపాడుకునే ప్రయత్నంలో పడ్డారు. ఈ ఏడాది పత్తి కాస్త ఊపందుకోవడంతో ప్రస్తుతం పత్తి సైతం చేలలో ఉండిపోవడంతో తడిసి నల్లబడిపోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. కొందరి తోటలు బాగుండటంతో ఈదురు గాలులతో కూడిన వర్షానికి అవి కూడా మిర్చి మ ఒక్కలు అన్ని నేలమట్టం అయ్యాయి. రైతులు మరింత అప్పుల్లోకి కూరుకుపోయారు. నష్టపరిహారం కోసం అధికారుల వైపు చూస్తున్నారు. మండలంలోని వ్యవసాయశాఖ అధికారులు వివిధ గ్రామాల్లోనే రైతులు పొలాల వద్దకు వెళ్లి పంట రక్షించుకునేందుకు తగు జాగ్రత్తలు రైతులకు తెలియజేస్తున్నారు. ఇదే కాక గానుగపాడు గ్రామానికి చెందిన పనికి భాస్కర్ అంగవైకల్యుడు. తన భార్య సహాయంతో గ్రామంలో రైతు వద్ద రెండు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని కుటుంబ పోషణకై కూరగాయలు పండిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న తరుణంలో మంగళవారం అర్ధరాత్రి బలమైన ఈదురు గాలులతో కూడిన వర్షం రావడంతో కూరగాయలకు వేసిన పందిర్లు అన్ని నేలమట్టం అయ్యాయి. ఉదయాన్నే పొలానికి వెళ్లిన భాస్కర్ పందిర్లు కుప్పకూలిపోవడాన్ని చూసి ఒక్కసారిగా బోరున విలపించాడు. ఆసరా పెన్షన్ కోసం పలుమార్లు కారానయలయాలు చుట్టూ తిరిగి అధికారులు వేడుకున్న ప్రయోజనం శూన్యం. దీంతో భాస్కర్ ఆసరా పెన్షన్ రాకపోయినా ఈ కూరగాయలు అయినా తన కుటుంబానికి ఆసరా ఉంటుందనుకుంటే అకాల వర్షానికి రాత్రికి రాత్రే పందిర్లు అన్ని నేలపాలు అయినాయని భావోద్వేగానికి లోనయ్యాడు. ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకున్నాడు. ఇదిలా ఉండగా మండలంలోని మంగళవారం రాత్రి కురిసిన వర్షాలకు సీతాయిగూడెం, చంద్రుగొండ గ్రామాల మధ్య వాగు బ్రిడ్జి మీద నుంచి నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అదే విధంగా బాల్యాతండా, పోకలగూడెం గ్రామాలకు రాకపోకల అంతరాయం కలగడంతో పాటు గానుగపాడు, అన్నారంతండా గ్రామాలకు సైతం రాకపోకలు నిలిచిపోవడంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా







పోలీసులు ఆధ్వర్యంలో బారికేడ్లు ఏర్పాటు చేసి రహదారిని మూసివేశారు. అనంతరం రాకపోకలకు ప్రజలకు అవకాశం కల్పించారు.



## మండలంలో తుఫాన్ బీభత్సం

**పాల్వంచ రూరల్, డిసెంబర్ 6 – ప్రభాతవార్త:**



గత రెండు రోజులుగా కురుస్తున్న తుఫాన్ కారణంగా మండలంలో వరద బీబత్సం సృష్టించింది. అకాల వర్షాలతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. పాల్వంచ మండలంలోని యానంబైలు, ప్రభాత్‌నగర్, కోడిపుంజుల వాగు, పునుకుల, పలు గ్రామాల్లో వరి పంట, మిర్చి, పత్తి పంటలు వందల ఎకరాల్లో నేలకొరిగాయి. దీనికారణంగా రైతులకు భారీ పంట నష్టం కలిగి తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం, జిల్లా అధికారులు ఆదుకోవాలని వేడుకుంటున్నారు. పాల్వంచ మండలంలో 18 రెవెన్యూ గ్రామాలు ఉండగా తుఫాన్ కారణంగా పంట నష్టం జరిగింది. మండలంలో 1200 ఎకరాల్లో వరి పంట, 250 ఎకరాల్లో మిర్చి పంట, 200 ఎకరాల్లో ఇతర పంటలు నష్టపోయినట్లు తెలుపుతున్నారు.

## మండలంలో 575 ఎకరాల్లో వరి పంటకు నష్టం

**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 6 – ప్రభాతవార్త:**



మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరిపంట పూర్తిగా నష్టం వాటిల్లింది. మండలంలో సుమారుగా 85 ఎకరాల్లో వరి పంట నీట మునగగా, 490 ఎకరాల్లో పంట పడిపోయిందని, మొత్తంగా 575 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ఏడీఏ కరుణశ్రీ చెప్పారు. హేమచంద్రాపురం, కారుకొండ, అనిశెట్టిపల్లి, సీతారాంపురం, హోలియాతండా, వేపలగడ్డ, రేగళ్లలో వరి పంటలను ఏవో రాకేష్, ఏఈవో నవ్యలతో కలిసి ఆమె పరిశీలించారు.



## పొంగి ప్రవహిస్తున్న వాగులు వంకలు

**అశ్వాపురం, డిసెంబర్ 06, ప్రభాతవార్త.**

మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో సోమవారం రాత్రి నుండి కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షానికి మండలంలోని వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. తుమ్మలచెరువు పంచాయతీ పరిధిలోని లోతువాగు, గొందిగూడెం పంచాయతీ పరిధిలోని ఇసుకవాగు పొంగిప్రవహించడంతో మారుమూల గిరిజన గ్రామాలైన గొందిగూడెం కొత్తూరు ఎలకలగూడెం వేములూరు మనుబోతుల గూడెంకు రాకపోకలు నిలచిపోయాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో తుఫాన్ ప్రభావానికి పంటనష్టం జరగడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

## అకాల వర్షం... అపార నష్టం



**- భారీ వర్షానికి నీట మునిగిన వరి పంట**

**- పంటనష్టం అంచనా వేసి రైతులకు పరిహారం అందించాలి : జెడ్పీటీసీ వసంతక్క**

**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 6 – ప్రభాతవార్త:**

గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి, కారుకొండ, రామవరంతో పాటు వివిధ ప్రాంతాల్లో సాగు చేస్తున్న వరి పంట పూర్తిగా నీట మునిగిపోయింది. చేతికి వచ్చిన వరి పంట



పూర్తిగా నేలమట్టం అయింది. పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం రైతులను పంట నష్టపరిహారం అందించాలని, రైతుల్ని ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం పంట నష్టం అంచనా వేసి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని జెడ్పీటీసీ మేరెడ్డి వసంతక్క డిమాండ్ చేశారు. మండలంలో పర్యటించి రైతుల పంటలను ఆమె పరిశీలించారు.

## పిడుగుపాటుకు 40 గొర్రెలు మృతి



**అశ్వాపురం, డిసెంబర్ 06, ప్రభాతవార్త**

పిడుగుపాటుకు 40గొర్రెలు మృతిచెందిన ఘటన మంగళవారం సాయంత్రం మండలపరిధిలోని సీతారామపురంలో చోటుచేసుకుంది. తుమ్మలచెరువు భీమవరంకు చెందిన బొల్లు ఉప్పలయ్య గొర్రెలను మేపుకొని వస్తుండగా సీతారామపురం సమీపంలో పిడుగుపడగా 40గొర్రెలు మృతిచెందాయి. ప్రభుత్వం ఆదుకోవాలని ఉప్పలయ్య వేడుకుంటున్నాడు.

# బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తాం

**-అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు**

**-సంపత్ రెడ్డికి నివాళులు అర్పించి మౌనం పాటించిన బీఆర్ఎస్ శ్రేణులు**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అనేక సంస్కరణలకు ఆద్యుడని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు కొనియాడారు. బుధవారం డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గట్టయ్య సెంటర్ జిల్లా పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను కేసీఆర్ ఆదర్శంగా తీసుకుని పాలన చేశారని అన్నారు. వారి స్ఫూర్తితోనే పేద, సామాన్యులకు సంక్షేమం, అభివృద్ధి చేరువ చేశారని అన్నారు.

**-పాగాల సంపత్ రెడ్డికి నివాళులు**

బీఆర్ఎస్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి(55) మృతి పట్ల జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతా మధు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. వారి మృతి పార్టీకి తీరని లోటని, సంపత్ రెడ్డి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. జనగామ జిల్లా చిల్పూరు మండలం రాజవరం గ్రామానికి చెందిన సంపత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుడిగా బీఆర్ఎస్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. వారి మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ.. ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసా వహిస్తామని, ఎన్నికలలో గెలుపు ఓటములు సాధారణమే అన్నారు. విజయాలు వచ్చినపుడు పొంగిపోవడం, అవజయం వచ్చినపుడు కృంగిపోవడం బీఆర్ఎస్ పార్టీ నైజం కాదన్నారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నేను, జిల్లా నాయకత్వం అన్ని వేళలా అండగా ఉంటామని, జిల్లా పార్టీ తరపున మీకు తోడుగా ఉంటామని స్పష్టం చేశారు. కాంగ్రెసన పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మారు, అందుకే వారి పట్టం కట్టారని దాన్ని మనం గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. మనం చేసినా, కాంగ్రెస్ పార్టీ చేసినా ప్రజల కోసమే అని, వారు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రజలకు సంక్షేమం అందాలని మనస్ఫూర్తిగా కోరుకుందామని వివ రించారు. ప్రజల తరుపున నిలచి, ప్రజల పక్షాన నిర్మాణాత్మకమైన ప్రతిపక్ష పాత్రను పోషిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టనున్న రేవంత్‌రెడ్డికి ఖమ్మం జిల్లా పార్టీ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, రాములు నాయక్, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్, మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.






## హోంగార్డు ఆఫీసర్స్ సేవలు అమోఘం

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 6 – ప్రభాతవార్త: హోంగార్డు ఆఫీసర్ల సేవలు అమోఘ మనీయమని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. కొత్తగూడెం ఐఎంఏ ఫంక్షన్ హాల్‌లో జరిగిన హోంగార్డ్స్ రైజింగ్ డేలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ... పోలీస్ శాఖలో ఒక భాగమై, పోలీసులతో నవానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తున్న హోంగార్డు ఆఫీసర్లు అందిస్తున్న సేవలు అమోఘం అని అన్నారు. జిల్లాలో భారీ వరదల



సమయంలో వీవీఐపీల పర్యటనలు, ఎన్నికల విధులతో పాటు సాధారణ డ్యూటీలను నిర్వర్తించడంలో హోంగార్డు ఆఫీసర్లు పాత్ర చాలా కీలకమని అన్నారు. ఖాకీ యూనిఫామ్ వేసుకొని ప్రజలకు సేవలందించడం ఒక గొప్ప వరమని అన్నారు. పోలీస్‌శాఖలో బాధ్యతగా విధులు నిర్వర్తించే వారికి ఎల్లప్పుడు విశేష గుర్తింపు లభిస్తుందని అన్నారు. అనంతరం విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి. సాయిమనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయబాబు, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, పాల్వంచ డీఎస్పీ వెంకటేష్, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, ఇల్లెందు డీఎస్పీ రమణమూర్తి, మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు, సైబర్ క్రైమ్స్ డీఎస్పీ కిష్టయ్య, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, సీఐలు కరుణాకర్, రమేష్, మురళి, ఆర్ఐలు హోంగార్డులు, ఇంచార్జి, ఆర్ఐ, నరసింహారావు, అడ్మిన్ ఆర్ఐ రవి, ఎంటీవో సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఆర్ఐ ట్రైనింగ్స్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం నగర కురుమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. నగరంలోని ఎఫ్‌సిఐ బైపాస్ రోడ్డులో గల శ్రీ బీరప్ప స్వామి దేవాలయంలో జరిగిన కళ్యాణ మహోత్సవంలో ఆహ్వానితులుగా పాల్గొన్న వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఖమ్మం అసెంబ్లీ ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నగరపాలక సంస్థ మాజీ కార్పొరేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని తిలక్ లాంచనంగా ప్రారంభించారు. భక్తులందరూ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి కృపకు పాత్రులు కావడం చాలా సంతోషకరమని ఆయన తెలిపారు. పూజారి దయ్యాల నాగేశ్వరరావు, నగర బీసీ సెల్ అధ్యక్షుడు బాజాల లక్ష్మణ్, కల్యకుంట్ల గోపాల్, బీరేష్, రమేష్, పత్తి రవి తదితరులతో పాటు కురుమ సంఘం ప్రతినిధులు, బీరప్ప స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంటరానితనంపై అలుపెరగని సమరం అంబేద్కర్

**-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గాప్రసాద్**

**-ఘనంగా అంబేద్కర్ వర్ధంతి**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: అంటరానితనంపై అలుపెరగని సమరం చేసిన యోధుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కొనియాడారు. అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్‌తన జీవిత కాలం చేసిన పోరాటం మరువలేనిదని, అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థిక వేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా భారతీయులకు పరిచయం చేయక్కర్లేని పేరని అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుందని తెలిపారు. అంటరానితనంపై ఆయన పూరించిన సమరశంఖం నేటికి ఆగ్రహజ్వాలలు వెల్లుబుకుతూనే ఉందని అన్నారు. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడాయన అని గుర్తు చేశారు. అంబేద్కర్ ఇందుకోడ్ బిల్లు ద్వారా సమాజంలో మహిళలకు సముచిత స్థానం కల్పించేందుకు సమాన హక్కులు కల్పించేందుకు చేసిన కృషి మరువలేనిదని అన్నారు. కమాన్ కోడ్ బిల్లు ద్వారా మహిళలకు స్ఫూర్తి ప్రధాతగా చరిత్రలోనే కాకుండా మహిళల జీవితాల్లో చెరగని ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని ఆయన రాసిన భారత రాజ్యాంగం ఇప్పటికీ అమలుపరుస్తున్నామని, అంబేద్కర్ అంటే ఒక కులానికి కాదు, అన్ని మతాలకు ఆదర్శం అని, అంబేద్కర్ అందరివాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెసన నాయకులు మద్దినేని రమేష్, రామూర్తి నాయక్, కూల్ హోం ప్రసాద్, బీహెచ్ రబ్బానీ, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, నగర కాంగ్రెస్ ఓబీసీ సెల్ మైనార్టీ సెల్ అధ్యక్షులు బాజాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ బేగ్, నగర కాంగ్రెస్ మహమూద్, నాయకులు వాసిమ్, గాదర్ బాబు, రాంబాబు, సురేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డ్రైవరుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా తేజావత్ పంతులు



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: బుధవారం ఖమ్మం జిల్లా ప్రభుత్వ డ్రైవరుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా తేజావత్ పంతులుని ఎన్నుకోవడం జరిగిందని ఉమ్మడి ఖమ్మం జిల్లా డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి.అబ్దుల్ హకీం తెలిపారు. తేజావత్ పంతులు గతంలో జిల్లా డ్రైవరుల సంఘం అధ్యక్షులు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా పనిచేసారని, ప్రస్తుతం తేజావత్ పంతులు, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శిగా తేజావత్ పంతులు నియామకం పట్ల సంఘం సభ్యులందరూ హర్షం వ్యక్తం చేసారని తెలియజేశారు.

# మిచౌంగ్ తుఫాన్ బీభత్సం -అన్నదాతలను కన్నీళ్లు

## -వర్షంతో తడిసిన పంటలు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 6 :*

పినపాక ఏజెన్సీలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షానికి పంటలు తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయారు. అకాల వర్షంతో వరి కోసి వడ్లను ఆరబోసిన రైతులు, కల్లాల్లో మిర్చి, పత్తి ఉన్న రైతులు తడిసిన పంటను చూసి కనీళ్ల పెట్టుకున్నారు. కల్లాల్లో ఆరబోసిన



ధాన్యం, మిర్చి, పత్తి పై టార్పాలిన్ కప్పినప్పటికీ వర్షంతో తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయారు. పినపాక నియోజకవర్గంలో ఇప్పటికే రైతులు వరి కోతులు మొదలు పెట్టి ధాన్యం ఆరబెట్టుకున్నారు. మిగిలిన రైతులు ముమ్మరంగా వరి కోతలు కోస్తున్నారు. మణుగూరు, పినపాక, అశ్వాపురం, గుండాల, ఆళ్లపల్లి, కరకగూడెం, బూర్గంపాడు



మండలాల్లో రైతులు వర్షం ప్రభావంతో నష్టపోయారు. పంటలను కాపాడుకునేందుకు రైతులు టార్పాలిన్ కప్పినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. చేతికి వచ్చిన పంట తుఫాన్ ప్రభావంతో కురిసిన అకాల వర్షానికి పూర్తిగా దెబ్బతిన్నాయి.



ఆరుగాలం కష్టపడి పంట చేతికి వచ్చే సమయానికి మిచౌంగ్ తుఫాన్ వలన తీవ్రంగా నష్టపోయామని ప్రభుత్వ అధికారులు తడిసిన పంటలను పరిశీలించి న్యాయం చేయాలని, పంట నష్టపరిహారం అందజేయాలని కోరుతున్నారు.

**మండలంలో పర్యటించిన అధికారులు...**

మణుగూరు మండలంలో ప్రభుత్వ అధికారులు బుధవారం పర్యటించారు. మండలంలో తుఫాన్



ప్రభావంతో కురిసిన వర్షానికి తడిసిన పంటలను, పంట పొలాలను భద్రాచలం ఆర్డీవో మంగీలాల్ పరిశీలించారు. పంట నష్టం అంచనా వేసి జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వి.రాఘవరెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, ఏఈవో వీరేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక వివాహాలు -ఒకే వేదికపై ఒక్కటైన 35 జంటలు

## -దానధర్మ ట్రస్టు గంటా రాధ ఆధ్వర్యంలో పెళ్లిల్లు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 6 :*

దానధర్మ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం మణుగూరు పట్టణంలోని స్నేహ గార్డెన్స్‌లో సమూహిక వివాహాలు జరిపించారు. ఒకే వేదికపై 35 జంటలు ఒక్కటయ్యాయి. ట్రస్టు ఛైర్మన్ గంటా రాధతో పాటు పలువురు కొత్త జంటలను ఆశీర్వదించారు. ప్రతి వ్యక్తి జీవితంలో మురుపురాని మధుర ఘట్టం. ఈ కళ్యాణం కార్యక్రమాన్ని మణుగూరు పట్టణంలోని స్నేహ గార్డెన్స్ నందు దానధర్మ ట్రస్టు నిర్వహకురాలు గంటా రాధ ఆధ్వర్యంలో 35 జంటలకు సామూహిక వివాహాలు ఘనంగా నిర్వహించారు. ఒకే కళ్యాణ వేదికపై 35 జంటలను కూర్చోబెట్టి ఉదయం 8:36 నిమిషాలకు పూజారులతో వేదమంత్రోచ్ఛరణల మధ్య హిందు సంప్రదాయం



ప్రకారం శాస్త్రోక్తంగా వివాహాలు జరిపించారు. ప్రతి సంవత్సరం పేద జంటలకు దానధర్మ ట్రస్టు ఆధ్వర్యంలో సామూహిక వివాహాలు జరిపిస్తున్నామని, అందులో భాగంగానే 35 జంటలకు పెళ్లిల్లు జరిపించినట్లు ట్రస్టు నిర్వహకురాలు గంటా రాధ తెలిపారు.



అనంతరం అక్కడే భోజనాలు ఏర్పాటు చేశారు. పలువురు కొత్త జంటలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, పలువురు నూతన వధువరుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 6 :*

మణుగూరులోని ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్టు పార్టీ కార్యాలయంలో బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టర్ బీఆర్ అంబేద్కర్



విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. మ్మార్పీఎస్, మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాయడం వల్లనే అన్ని కులాల ప్రజలందరూ ఆత్మగౌరవంతో జీవించగలుతున్నారని అన్నారు. మహనీయులు, ప్రపంచ మేథావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొమ్ము



హుస్సేన్, బోయిళ్ల నర్సింహారావు, చిట్యాల రజిత, ఇసికెల కొండయ్య పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో...

మణుగూరు పట్టణంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ధర్మ మార్గంలో అందరూ నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మీడియా మిత్రుల ఆధ్వర్యంలో:** పట్టణంలోని




అంబేద్కర్ సెంటర్‌లో మీడియా మిత్రుల ఆధ్వర్యంలో బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో బోగా ఒదేలు, పి.సుబ్బారావు, బి.జబ్బార్, బి.సత్యనారాయణ, ఎ.ప్రసాద్, పి.ప్రసాద్, సీహెచ్ లెనిన్, పి.సూర్యం, శేఖర్, పి.పాపారావు తదితరులు పాల్గొన్నారు.

**పగిడేరులో...**

మండలంలోని పగిడేరు పంచాయతీ శాంతినగర్ నందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## మండల వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు



*పినపాక, డిసెంబర్ 06, ప్రభాతవార్త*

తుఫాన్ ప్రభావంతో రెండు రోజుల నుంచి మండల వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. వానలకు పంచాయతీలో రోడ్లపై మురుగు నీరు నిలిచి, డ్రైనేజీలు నిండి వరద పొంగడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇ.బయ్యారం, సింగిరెడ్డిపల్లి, భూపాలపట్నం, జానంపేట గ్రామ పంచాయతీల్లో ఎంపిఓ వెంకటేశ్వరరావు బుధవారం స్వయంగా పర్యటించారు. డ్రైనేజీల్లో రోడ్లపై నీరు నిల్వ లేకుండా పంచాయతీ సిబ్బంది సహకారంతో పారిశుధ్య పనులు చేయించారు. తుఫాన్ ప్రభావంతో పాండురంగాపురం నుంచి సింగిరెడ్డిపల్లి వెళ్లే కోతలకు గురి కావడంతో కోతకు గురైన రహదారులను పరిశీలించారు. అదే విధంగా మండల వ్యాప్తంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రధాన రహదారిపై గ్రామాల్లో సైతం వరద మురుగు నీరు నిల్వ లేకుండా చూసే బాధ్యత తీసుకోవాలని కార్యదర్శులు ఆదేశించారు. వర్షానికి సైతం లెక్క చేయకుండా పంచాయతీలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న సిబ్బందిని, మండల పంచాయతీ అధికారులను పలువురు అభినందించుతున్నారు.

## నేలకొరిగిన పంట, తడిసిన ధాన్యం రైతన్నకు కన్నీరు మిగిల్చిన తుఫాన్

*పినపాక, డిసెంబర్ 06, ప్రభాతవార్త*



మండల వ్యాప్తంగా తుఫాన్ కారణంగా రెండురోజుల నుంచి కురుస్తున్న వర్షంతో మండల వ్యాప్తంగా వరి, మిర్చి పంటలు నీట మునిగి రైతన్నలకు తీవ్ర నష్టం కలిగి కన్నీళ్లు మిగిల్చింది. చేతికొచ్చిన పంట దెబ్బ తినడంతో కోసిన పంట తడిసి ముద్దయి కల్లాల్లో ధాన్యం తడిసి అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షం రైతన్నకు గుండెకోత మిగిల్చింది. పంట చేతికొచ్చిన సమయంలో తుఫాన్‌తో రైతన్నలకు అపార నష్టం వాటిల్లింది. కోసిన ధాన్యాన్ని రోడ్లపై పోశారు. బరకలు కప్పుకుని రైతులు పంటను రక్షించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ధాన్యం రైతులు పంటను రక్షించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ధాన్యం కోసం కల్లాల్లో పోసిన పంటపై వరద నీరు పారడంలో పంటను కాపాడుకో లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు రైతన్నలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

*మరిపెడ,డిసెంబర్1,ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం నేటి యువతియువకులు కృషిచేయాలని ఓడిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మున్సిపాలిటిలో అంబేద్కర్ 67వ వర్ధంతిలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సేవలు మరువలేనివన్నారు. దళితజాతి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషిచేశారని కొనియాడారు. యువతియువకులు చెడుమార్గాలను అన్వేశించకుండా అంబేద్కర్ సూచించిన మార్గాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశానికి చేసిన సేవలు ఎన్నటికి మరువలేమన్నారు. అంతరాలు లేని భారతీయ సమాజం కొరకు పరితపించి భారత రాజ్యాంగ రూపకల్పన చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు ఎడెల్లి వెంకటేష్, కౌన్సిలర్‌లు ఎడెల్లి పరుశురాములు, హత్తిరాం, కిషన్, గణేష్, భద్రయ్య, కాటయ్య, సైదులు, వెంకన్న, ఉప్పలయ్య, గోల్కొండ ఉప్పలయ్య, కృష్ణ, సురేష్, రవి, ఇద్దయ్య, అశోక్, హరీష్, మల్సూర్, మధు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కష్టాన్ని మింగేసిన మిచౌంగ్ తుఫాన్

## -మండలంలో నీటమునిగిన వరి, మిర్చి, మొక్కజొన్న పంటలు
## -చేతికొచ్చిన పంటలు నీటమునగడంతో కన్నీటిపర్యంతమౌతున్న రైతులు

ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త: ఆరుగాలం కష్టించి పండించిన పంటలను నీటమునిగి రైతులకు కన్నీటిని మిగిల్చింది మిచౌంగ్ తుఫాన్..చేతికొచ్చిన పంటలు వర్షపు నీటితో తేలియాడుతుంటే పొలాల్లో, చేలలో వాటిని చూసుకుంటూ రైతులు లబోదిబోమంటున్నారు..పంటలను పండించేందుకు శ్రమతోపాటు పెట్టిన పెట్టుబడులు సైతం నీళ్లపాలవ్వడంతో రైతుల ఆశలు నీళ్లపాలయ్యాయనే చెప్పొచ్చు..తుఫాను ప్రభావంతో ఇల్లెందు మండలంలో మిర్చి, వరి, మొక్కజొన్న పంటలు పూర్తిగా నీటమునిగాయి. కోతకొచ్చిన వరిపంటలు నేలకొరిగి పంటంతా నీళ్లపాలు కావడంతో రైతులు కన్నీటిపర్యంతమువుతున్నారు. ఇక కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన మిర్చి, మొక్కజొన్న పంటలు సైతం వర్షభావ ప్రభావంతో చేతికిరాకుండా పోయిందని అప్పులు తెచ్చి పంటలను సాగుచేసుకున్నామని ఇప్పుడు శ్రమకు తగ్గ ఫలితం ఎలాగూ లేకపోయినా అప్పుచేసి పెట్టిన పెట్టుబడులు ఎలా తీర్చాలంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఊహించని తుఫాను కారణంగా తాము నష్టపోయామని అధికారులు, ప్రభుత్వమే తమను ఆదుకోవాలని లేదంటే ఆత్మహత్యలే శరణ్యమంటూ వాపోతున్నారు. మండలంలోని కొమరారం, పోలారం చుట్టుపక్కల గ్రామాలు, తాండాల్లో నష్టపోయిన పంటలను సీపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మూడు మాలు, ప్రజా ప్రతినిధులు బోయ్‌తండా సర్పంచ్ భానోత్ సంతు, కొమరారం సర్పంచ్ నాలీ కృష్ణవేణి, వ్యవసాయ అధికారి యశ్వన్ పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా అధికారులను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పత్తి, మిరప పంటలకు ఎకరానికి రూ.50వేలు, వరి, మొక్కజొన్న పంటలకు రూ.25వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.



## అధికారులు, సిబ్బందితో ఛైర్‌పర్సన్ సమీక్షా సమావేశం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెందు పురపాలక అధికారులు, సిబ్బందితో పురపాలక ఛైర్‌పర్సన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. బుధవారం స్థానిక పురపాలక సమావేశ మందిరంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలని ప్రతి రోజు ప్రతి ఇంటికి చెత్తను తరలించే వాహనాలు వెళ్లాలని, వర్షాలు పడుతున్న వేళ మురుగుకాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూ చించారు. అదే విధంగా రెవెన్యూ విభాగానికి సంబంధించి పురపాలకానికి రావాల్సిన ఆదాయంకు సంబంధించి ప్రణాళికలను రూపొందించుకుని ముందుకు వెళ్లాని అన్నారు. పట్టణం నూతన భవనాల కట్టడాలు, ఆక్రమణలకు సంబంధించి టౌన్ ప్లానింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అక్రమంగా ఆక్రమించిన వాటిని వెంటనే గుర్తించి ఆక్రమణలను అడ్డుకోవాలని తెలిపారు. పురపాలకం ఆధ్వర్యంలో నిర్మించిన నూతన షాపింగ్ కాంప్లెక్స్‌లను టెండర్ ద్వారా పిలిచి కేటాయించాలని అన్నారు. పట్టణంలో నల్లా, ఇంటి బిల్లులకు సంబంధించి పన్నుల వసూళ్లపై శ్రద్ధ వహించాలన్నారు. ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఇక పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న కట్టడాలకు సంబంధించిన పనులను వేగవంతం చేయడంతో పాటు వెంటనే పూర్తయ్యేలా చూడాలని ఇంజినీరింగ్ శాఖ అధికారులకు సూచించారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలను తీసుకోవడంలో బాగంగా ప్రతి వార్డుకు బ్లీచింగ్‌ను సరఫరా చేయాలని, తాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ యాదగిరి, ఈడీ నవీన్, మేనేజర్ అంకుశ్‌షావలి, కౌన్సిలర్లు వార రవి, అంకెపాక నవీన్, కుమ్మరి రవిందర్ తదితరులు పాల్గొన్నారు.



# తుఫాన్ వలన పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

కొణిజర్ల, డిసెంబర్06, ప్రభాతవార్త: మిగ్‌జాం తుఫాన్‌కు నష్టపోయిన మిర్చి, పత్తి, వరి, మొక్కజొన్న పంటలను సంబంధిత వనయవసాయ అధికారులు ఆయా గ్రామాల్లో వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి నష్టపరిహారం అంచనా వేసి కొత్త ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి తుఫాన్‌కు నష్టపోయిన రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని ప్రభుత్వ అధికారులకు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు ప్రభుత్వ అధికారులకు విజ్ఞపినత చేశారు. బుధవారం కొణిజర్ల మండలం పెద్ద గోపతి గ్రామంలో తుఫాన్‌కు నష్టపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి చేతికొచ్చిన పంటలు తుఫాన్‌కు దెబ్బతినిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పంటల భీమా పథకం లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు పేర్కొన్నారు. పంట పెరుగుదల దశలో అనేక వైరస్‌లతోని ఎదుర్కొని కాపు దశలోకి వచ్చే వారికి తుఫాన్ గాలితో రావడంతో పంటలన్ని నేలమట్టమయ్యాయని వారు అన్నారు. పంట నష్టాల పైన శాశ్వత పరిష్కారం కోసం అధికారులు ప్రయత్నాలు ఆలోచన చేయాలని వారు సూచించారు. వ్యవసాయ రంగం బలోపేతం కావాలంటే ప్రభుత్వాల అండ రైతులకు ఉండాలని వారు కోరారు. ఖమ్మం జిల్లా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈ తుఫాన్‌కు వేలాది ఎకరాలు పంటలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. వీరితో పాటు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల నాయకులు దేరంగుల లక్ష్మయ్య, జడ శ్రీను, జడ గోవిందు, మచ్చా పుల్లయ్య, పరశురాములు, తమ్మిశెట్టి ఉపేందర్, జడ నర్సింహారావు, సవళ్ళ నరసరావు, సవళ్ళ వీరభద్రం, జడ నాగయ్య తదితరులు పాల్గొన్నారు. చీడపీడలు అనేక వైరస్‌లతోని ఎదుర్కొని కాపు దశలోకి వచ్చే వారికి తుఫాన్ గాలితో రావడంతో పంటలన్ని నేలమట్టమయ్యాయని వారు అన్నారు. పంట నష్టాలపైన శాశ్వత పరిష్కారం కోసం అధికారులు ప్రభుత్వాలు ఆలోచన చేయాలని వారు సూచించారు. వ్యవసాయ రంగం బలోపేతం కావాలంటే ప్రభుత్వాల అండ రైతులకు ఉండాలని వారు కోరారు. ఖమ్మం జిల్లా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈ తుఫాన్‌కు వేలాది ఎకరాలు పంటలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. వీరితో పాటు తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు దేరంగుల లక్ష్మయ్య, జడ శీను, జడ గోవిందు, మచ్చా పుల్లయ్య, పరశురాములు, తమ్మిశెట్టి ఉపేందర్, జడ నర్సింహారావు, సవళ్ళ నరసరావు, సవళ్ళ వీరభద్రం, జడ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

గార్ల, డిసెంబర్6 ప్రభాతవార్త: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం యువత, విద్యార్థులు తమవంతు కృషి చేయాలని పిడిఎస్‌యు మండల ప్రధాన కార్యదర్శి మునగాల మహేష్‌కుమార్ కోరారు. అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా మద్దివంచి గ్రామంలో ఆయనచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి మాట్లాడారు. నేటికి దేశంలో కులవివక్షతన కొనసాగుతుందని, మూఢనమ్మకాలను వ్యతిరేకించి ప్రజల్లో చైతన్యం కోసం కృషి చేయాలని, అంటరానితనంపై అలుపెరగని పోరాటాలు చేసి అస్తిత్వ ఉద్యమాలకు దశధిలను చూపిన స్పూర్తిదాత డాక్టర్ అంబేద్కర్ ఆశయాల అడుగుజాడల్లో కొనసాగాలని సూచించారు. నాగరాజు, సాయికృష్ణ, చరణ్, తదితరులున్నారు.




## మిచౌంగ్‌తో వైరా అన్నదాతలు విలవిల



వైరా, డిసెంబర్06, ప్రభాతవార్త: వైరా మండలవ్యాప్తంగా తుఫాన్ ప్రభావంతో మంగళవారం ఉదయం నుండి కురిసిన భారీ వర్షాలకు జనజీవనం స్థంభించింది. దినసరి కూలీలు తమ పనులను మానుకొని ఇళ్ళకే పరిమితమయ్యారు. అదేవిధంగా రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు నానా అగచాట్లు పడుతున్నారు. ఇప్పటికే ఖరీఫ్‌లో సాగుచేసిన వరి కోత దశకు చేరుకుంది. దాంతో మండలంలో దాచాపురం, గరికపాడు, నారపనేనిపల్లి, ఖానాపురం, పూసలపాడు, పుణ్యపురం, సిరిపురం, విప్పలమడక గ్రామాల్లోని పలువురు రైతులు తమ వరి పైర్లను పోయించి తేమ శాతం కోసం రహదారుల మీద ఆరబెట్టారు. మించౌన్ తుఫాన్ ప్రభావం ఖమ్మం జిల్లాకు తాకడం వలన సోమవారం మధ్యాహనం నుంచి మొదలైన వర్షం మంగళవారం రాత్రి వరకు కుండపోతగా వర్షం కురుస్తూనే ఉంది. దాంతో ప్రజాజీవనం స్థంభించిపోయింది. చిరు జల్లులతో పాటు భారీ వర్షం కురిసింది. మొక్కజొన్న, మిర్చి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వరి కోసి వేలాది బస్తాలు ధాన్యాన్ని కల్లాల రోడ్లపై ఆరబోయగా వర్షానికి తడిచిపోయింది. రాశుల మీద టార్పాలిన్ పట్టాలను కప్పి జాగ్రత్త వహించినప్పటికీ పట్టాల మీద వర్షపు నీరు చేరి ధాన్యరాశులు తడిచాయి. దాంతో రైతుల టార్పాలను పట్టాలపై నిలిచిన వర్షపు నీరు తొలగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అంతేకాకుండా ఈదురు గాలులకు పలు గ్రామాల్లో వరి నేలకొరగడంతో రైతులు పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి ఆందోళన చెందుతున్నారు. పత్తి, మిర్చి, ఎర్రబడి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైరా ఏడిఏ వి.బాబూరావు, ఏవో ఎస్.పవన్‌కుమార్ వర్షంలోనే గరికపాడు, దాచాపురం, ఖానాపురం, పలు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ధానయం రాశుల పంటలను పరిశీలించారు. నష్ట నివారణకు తీసుకోవాల్సిన రైతులకు పలు సూచనలు చేశారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఏవో



కొణిజర్ల, డిసెంబర్06, ప్రభాతవార్త: మీగ్‌జాం తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటంతో మండల పరిధిలో వివిధ గ్రామాల్లో కోతకు వచ్చిన వరి, మొక్కజొన్న, మిరప పంటలు నేలకొరగడంతో రైతులు ఆవేదనకు గురవుతున్నారు. మండల వ్యవసాయ అధికారి డి.బాలాజి తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను, బుధవారం పెద్దగోపతి, కొండవనమాల, కాచారం, మునగాల, పల్లిపాడు గ్రామాల్లో పరిశీలించారు. తుఫాన్ ప్రభావం వివిధ రకాల పంటలు నేలకొరిగి దెబ్బతిన్నాయని, కొన్ని గ్రామాల్లో పంటలు పరిశీలించామని, ఏఈవోలు మిగిలిన గ్రామాల్లో ఎంతమేర పంట నష్టాన్ని పరిశీలించి అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపడం జరుగుతుందని, తుఫాన్ ప్రభావం వలన మరో నాగులు రోజులు వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని, వర్షం పూర్తిగా తగ్గే వరకు వరి కోతలు చేపట్టవద్దని, వరి పొలంలో నీరు నిల్వ లేకుండా కాల్వలను తీసి నీరు బయటకు పంపాలని, 2% ఉప్పు నీటిని పడిపోయిన వరి పైన పిచికారి చేయాలని, ఈ విధంగా చేయడం ద్వారా తడిచిన వరి మొలకలు రాకుండా ఉంటుందని, అదేవిధంగా మిరప తోటల్లో నీరు నిల్వ లేకుండా మురుగు కాల్వలు చేసి మురుగు నీరు బయటకు పంపాలని, వర్షాలు తగ్గిన తర్వాత పొటాషియం నైట్రేట్ ఎకరాకు 2 కేజీలు పిచికారి చేయాలని, రైతులు పొలం దగ్గర కరెంటు మోటార్స్ దగ్గరకు వెళ్లవద్దని ఉరుములు, మెరుపులు వచ్చినప్పుడు చెట్ల క్రిందకు వెళ్లవద్దని, వచ్చే రెండు రోజులు రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పంటల పరిశీలనకు మండల వ్యవసాయ అధికారి బాలాజి వెంట ఏఈవో సరిత, వివిధ గ్రామాల పంట నష్టపోయిన రైతులు పాల్గొన్నారు.

# మండలం అతలాకుతలం-పొంగిన వాగులు వంకలు

### పేరంటాల చెరువుకు గండి
### రైతన్న కుదేలు
### లక్షలాది రూపాయల పంట నష్టం

*దమ్మపేట, డిసెంబర్ 6 (ప్రభాతవార్త):* బంగాళఖాతంలో ఏర్పడిన తుఫాన్ ప్రభావంతో రెండు రోజులుగా జోరు వానలు పడటంతో మండలం అతలాకుతలం అయింది. మీచౌంగ్ తుఫాన్ ప్రభావంతో మంగళవారం రాత్రి కుండపోతగా వర్షం పడింది. అధిక వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు జలమయం



కాగా చెరువులు నిండుకుండలను తలపించాయి. చెరువు ఆయకట్టు భూములు ముంపుకు గరయ్యాయి. రహదారులు కాలువాల్లా మారాయి. దమ్మపేట సమీపంలోని నెమలిపేట గ్రామంలోకి మోకాళ లోతు నీరు గృహ సముదాయాలకు చేరుకోవడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. తుఫాన్ కారణంగా కురిసిన అకాల వర్షాలతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు. మండలంలోని పట్వారిగూడెం, గురవాయగూడెం, మొద్దులగూడెం, ముష్టిబండ, అంకంపాలెం,



జమేదారుబంజర, గొల్లగూడెం, మల్కారం, అప్పారావుపేట తదితర గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న వరి, మొక్కజొన్న, అరటి, వేరుశనగ, పత్తి, మిర్చి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పలుచోట్ల వరి కుప్పలు నీటమునిగాయి. నీటి ప్రవాహానికి కొట్టుకుపోతున్న వరి పనలను కాపాడుకోవడానికి రైతులు బరకాలు గట్టిగా కట్టి కాపాడుకునే ప్రయత్నం చేశారు. వేరుశనగ పంటలపై ఇసుక మేటలు వేయడం, కొట్టుకుపోవడం జరిగింది. దీంతో మండలంలో సాగు చేస్తున్న వేరుశనగ రైతుకు తీవ్ర నష్టం వాటిల్లింది. వరి కొన్నిచోట్ల కోసి కుప్పలు కోయగా



మరికొన్ని చోట్ల కోత దశలో ఉండగా అవి వర్షానికి నాశనం అయ్యాయి. దీంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. ప్రాథమికంగా తెలిసిన వివరాల ప్రకారం దేవరపు శ్రీనుకు చెందిన 10 ఎకరాలు, చిక్కాల లీల 6 ఎకరాలు, బద్దే సత్తిబాబు 5 ఎకరాలు, రెడ్డి సత్యనారాయణ 7 ఎకరాలు, తానికొండ ముత్యాలరావు 10 ఎకరాలు, లక్కదాసు దివిరాజు 8 ఎకరాలు, మల్లేల సురేష్ 15 ఎకరాలు, గురింద గోపాలరావు 6ఎకరాలు, దాది వెంకటేష్ 12 ఎకరాలు, మల్లాది గంగరాజు 5 ఎకరాలు, మల్లాది వృద్ధి 5 ఎకరాలు సాగు చేస్తుంగా వీటికి తీవ్రనష్టం వాటిల్లినట్లు తెలిపారు. చేతికి అందివచ్చిన పంట అకాల వర్షాలకు పాడవ్వడంతో రైతులు తీవ్రంగా ఆవేదన చెందుతున్నారు. అంతే కాకుండా వరద



ప్రవాహానికి చెరువులకు భారీగా వరదనీరు చేరుకొని అలుగులు పారుతున్నాయి. దమ్మపేటలో గల పేరంటాల చెరువుకు గండి



పడటంతో సమీపంలో సాగులో ఉన్న పొలాలు నీట మునిగాయి.

# మీచౌంగ్ ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన కలక్టర్ ప్రియాంక

*- అలుగుబడిన పేరాంటళ్ళ చెరువును పరిశీలించిన కలెక్టర్- పంటనష్టంపై నివేదిక అందించాలని అధికారులకు సూచన*

*దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :* మీచౌంగ్ తుఫాన్‌తాకిడికి రైతులు అతాలకుతలం అయ్యారు. మండలంలో అక్కడక్కడ చెరువులు తెగడంతో భారీగా వరద ప్రవాహం పరిసరాలలోని పంటపొలాల్లోకి చేరుకుంది. భారీగా వేరుశనగ,వరి, పొగాకు, మొక్కజొన్న రైతులు నష్టపోయారు. వివారలను పరిశీలించేందుకు నేరుగా భద్రాద్రిజిల్లా కల్కట్ర్ ప్రియాంక ఆల బుధవారం మండలంలో పర్యటించారు.ముందుగా సుధాపల్లి గ్రామంలోని దెబ్బతిన్న వేరుశనగ పంటను పరిశీలించారు. అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.నెమలిపేట కాలనీ ప్రజలు కాలువ ఒడ్డున నివాసాలు ఏర్పాటు చేసుకొని ఉండటంతో వారిని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పై నుండి వస్తున్న వరదతాకిడికి నివాసాలపైకి నీరు చేరుతుందని కొందరు అధికారులు కల్కటర్ దృష్టికి సమాచారం ఇచ్చారు. పట్టణ కేంద్రంలోని పేరాంటాళ్ళ చేర్వు గండిపడిందని తెలుసుకొని పరిశీలించారు.



ఇరిగేషన్ ఇఇ సంబంధిత అధికారుల ద్వారా చెరువు కెపాసిటీ ఎంత ఉంటుంది..? అధికంగా నీరు ఎక్కడినుండి చెరువులోకి చేరుంతుందని విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దగ్గరలో ఉన్న కాలువ ద్వారా వరదనీరు కోమటాళ్ళ చేరువులోకి ప్రవహిస్తున్న క్రమంలో ప్రక్కనే ఉన్న యాదవకాలనీ నివాసుల వద్దకు చేరుకున్నారు. వారి బాధలను అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. కానీ చుట్టూ ప్రజానాయకులు, మరి కొందరు వ్యక్తులు సెల్ ఫోన్లతో గందరగోళంగా ఉండటంతో బాదితులు తమగోడు వెలిబుచ్చలేకపోయినట్లు ఆవేధన చెందారు. అక్కడి నుండి హుటాహుటిన గాయిత్రీనగర్ పరిసర ప్రాంతాలలో ప్రధాన



రహదారిపై నీరు ప్రవహిస్తుండటంతో అక్కడి ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. అధికారులను సంబందిత నివేధిక సమర్పించాలని సూచించారు. అటుపిమ్మట అశ్వారావుపేట కేంద్రానికి బయలుదేరారు. కార్యక్రమంలో తహశీల్దార్ ముజాహిద్ పాషా, యంపిడివో నాగేశ్వరావు, ఎడి అవ్జల్ బేగవ్ం, వ్యవసాయాధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఇరిగేషన్ ఇఇ సురేష్‌కుమార్,డిఇ కృష్ణ,పంచాయితీరాజ్ ఎఇ శ్రీధర్, ప్రజా నాయకులు చిన్నశెట్టి యుగంధర్, చామర్తి గోపిశాస్త్రి,పెద్దబాబు,పగడాల రాంబాబు, వైస్ యంపిపి దారా మల్లికార్జుననరావు, అత్యం రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# కోట్లాది జీవితాల్లో వెలుగురేఖలు నింపిన మహోన్నతుడు అంబేద్కర్

*గార్ల, డిసెంబర్6 (ప్రభాతవార్త):* కోట్లాది మంది జీవితాల్లో వెలుగు రేఖలు నింపిన మహోన్నతుడు భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని విగ్రహ వ్యవస్థాపకులు నేతగాని నాగేశ్వరరావు, ఎస్సై బాణోత్ వెంకన్న, మేజర్‌పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, కాంగ్రేస్‌పార్టీ మండల అద్యక్షులు ధనియాకుల రామారావు అన్నారు. డాక్లర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్థంతి సందర్బంగా బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు బడుగు బలహీనవర్గాల ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని ధారపోశారన్నారు. దేశభవిష్యత్, అవసరాలను ముందే ఊహించి వాటి పరిష్కార మార్గాలను రాజ్యాంగంలో పొందుపరిచిన దార్శనికుడని కొనియాడారు.

అక్షరాన్ని ఆయుధంగా మలచి జ్ఞానాన్ని ప్రపంచ ఎల్లలు దాటించి ఆదర్శంగా నిలిచారని, అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా పోరాడాడని, ఆయన ఆశయాల సాధనకోసం కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్‌పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, సొసైటీ డైరక్టర్ శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్, గుగట్టు బాబు, కాంగ్రేస్ పార్టీ ఎస్సిసెల్ జిల్లా కన్వినర్ బాపనపల్లి సుందర్, గుగులోత్ హరి, తోడేటి శ్రీనివాస్, యువజన నాయకులు యాకూబ్‌పాష, మోత్కూరి సాగర్, పిల్లలమర్రి వీరస్వామి, లాల్‌సింగ్, బొడ్డు నరసింహరావు, బాదావత్‌రవి, కోలాకుమార్, జడ్జి గిరి వెంకటేశ్వర్లు, తదితరులన్నారు.




## తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన జిల్లా కలెక్టర్





*దమ్మపేట, డిసెంబర్ 7 (ప్రభాతవార్త):* భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అల బుధవారం దమ్మపేట మండలంలో పర్యటించి తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. బంగాళఖాతంలో ఏర్పడ్డ మీచౌంగ్ తుఫాన్ ప్రభావంతో మండలంలో పంటలు నష్టపోగా పలు ప్రాంతాలు నీట మునిగాయి. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక అల మండలంలోని నెమలిపేట గ్రామాన్ని సందర్శించి నీట మునిగిన ప్రాంతాన్ని సందర్శించారు. అదే విధంగా నీట మునిగిన, పాడైన పంటలను పరిశీలించారు. దమ్మపేట సమీపంలోని పేరాంటాల చెరువుకు గండి పడటంతో ఆ ప్రాంతాన్ని సందర్శించి తదుపరి చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా మండలంలో నష్టపోయిన పంటలను అంచనా వేసి నివేదికలు తయారు చేయాలని మండల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ శిరీష, సిఇఓ విద్యాలత, పిఆర్ జెఇ శ్రీధర్, తహశీల్దార్ ముజాహుద్దీన్, ఎంపిడిఓ నాగేశ్వరావు, ఐబి ఇఇ రమేష్, ఐబి డిఇ కృష్ణ, మండల వ్యవసాయఅధికారిచంద్రశేఖర్,ఎఇఓలు పాల్గొన్నారు.

## దమ్మపేటలో అంబేద్కర్ వర్ధంతి



*దమ్మపేట, డిసెంబర్ 6 (ప్రభాతవార్త):* మండల కేంద్రం దమ్మపేటలో బుధవారం రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి నిర్వహించారు. భారతీయ జనతాపార్టీ నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిఆర్ అంబేద్కర్ అని ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేని వని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొలికపోగు ముసలయ్య, మండల అధ్యక్షులు దారా నాగేశ్వరావు, నాగరాజ్, బాలాజీ, ఎంఆర్‌పిఎస్ నాయకులు కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన పంటలను సర్వేచేయాలి

*గార్ల, డిసెంబర్6 (ప్రభాతవార్త):* మిచౌంగ్ తుఫాన్ కారణంగా గతరెండు రోజులుగా ఈదురుగాలులతో కురుస్తున్న అకాల వర్షాలకు మండలంలోని సీతంపేట గ్రామంలో విద్యుత్ స్థంభం, భారివృక్షం నేలకొరిగాయాయి. ఎటువంటి ప్రాణ ఆస్థిన్ఘం జరగక పోవడంతో గ్రామస్తులు ఊపిరిపీల్చుకున్నారు. కురుస్తున్న అకాల వర్షాలకు వందలాది ఎకరాల వరిపంటకు నష్టం వాటిల్లిందని మాజీఎంపిపి, ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్‌లాల్ అన్నారు. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పంటలు కాసా అకాల వర్షాలకు నోటికాడికి అందే పంటకాస్తా నేలపాలయ్యాయని, దీని మూలంగా రైతులకు అపారనష్టం వాటిల్లిందన్నారు. తక్షణమే సంబందిత వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు స్పందించి పంట నష్టాలను సర్వే నిర్వహించి నివేధికలను ప్రభుత్వానికి అందించి రైతులకు నష్టం పరిహారం అందుటకు సహకరించి ఆదుకోవాలని కోరారు. మద్దివంయ గ్రామంలో నష్టపోయిన వరి, మిర్చిపంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించి మండలంలో కురుస్తున్న అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను సంబందిత అధికారులు సర్వేచేసి నివేధికను ప్రభుత్వానికి అందించి రైతులకు నష్టపరిహారం అందేలా కృషి చేయాలని రైతుసంఘం జిల్లా నాయకులు రాగం రమేష్ అధికారులను డిమాండ్ చేశారు.

## నట్టేట మునిగిన వరి రైతు....

## పొలాల్లోనే తడిసిన ధాన్యం వరి పసలు





**కారేపల్లి,డిసెంబర్ 6, ప్రభాతవార్త :**

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో వరి పంట కోతకు అందిన సమయంలో 2రోజులుగా కురుస్తున్న వర్షాలకు సింగరేణి మండలంలో వరి రైతులు నట్టేట మునిగారు. ఎండిపోయిన పొలాలు పడిపోయిన వరి పైరు తెలియాడుతున్న వరి కంకులు ఒకవైపు తడిసిన వరి ధాన్యం కనబడుతున్నాయి. ఈ సీజన్‌లో మండలంలోని వేలాది ఎకరాల్లో సాగు చేసిన వరి ప్రస్తుతం వరి కోతలను నడుస్తున్నాయి. అయితే కూలీలు దొరక్క ఇబ్బందులు పడుతున్న క్రమంలో అకాల వర్షాలు రైతుల కంట కన్నీరు తెప్పిస్తున్నాయి. రూ. వేలు పెట్టుబడులు పెట్టి పండిన పట తడిసి ముద్దవుతుంటే రైతులు ఆందోళన చెందుతున్నారు. మండల పరిధిలోని గాదెపాడు, సీతారంపురం, మాదారం, మాణిక్యారం, పేరుపల్లి, భాగ్యనగర్‌తండా, గేట్ కారేపల్లి, కమలాపురం, విశ్వనాధపల్లి, చీమలపాడు, బాజ మల్లయ్యగూడెం, పాటిమీద గుంపు గ్రామాల్లో వందలాది ఎకరాల్లో వరి పైరు నీట మునిగింది. అనేక మంది రైతులు పొలాల్లో ఉన్న నీళ్లను తొలగించడంతో పాటు వరి కంకులను పొడి ప్రదేశాల్లో ఉంచేందుకు యత్నిస్తున్నారు. కాగా వరి యంత్రాలతో కోసిన ధాన్యం పట్టాలపై పోయేగా తడిసి ముద్దయ్యాయి. ఒకవైపు వర్షంతో పాటు మరోవైపు ఈదురు గాలులు రావడంతో చాపల వరి పొలాలు నేలపై ఒరిగిపోయాయి. మండల వ్యవసాయాధికారులు పంట నష్టాలుపై సర్వే చేసి రైతులను ఆదుకోవాలని స్దానిక రైతులు కోరుతున్నారు.

## ఖమ్మం నేత్రనిధికి ఐబాల్ సేకరణ

**వైరా,డిసెంబర్06,ప్రభాతవార్త:**



వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం నేత్రనిధికి ఐబాల్ సేకరించారు. మరణానంతరం నేత్రాలను దానం చేయడం ద్వారా మరొక ఇద్దరికి కంటిచూపు ప్రసాదించిన వారు అవుతామని లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. కీర్తిశేషులు కేశ జనార్దన్ కుమారుడు కేశ నరసన్‌బాబు కళ్ళను లయన్స్‌క్లబ్ విడిజి2 నంబూరు మధు సహకారంతో ఖమ్మం నేత్రినిధి ద్వారా సేకరించి హైదరాబాద్‌లోని కంటి ఆసుపత్రికి పంపించారు. తద్వారా మరొక ఇద్దరికి కంటిచూపును ప్రసాదించవచ్చని మరణానంతరం కళ్ళను వృధా కాకుండా లయన్స్‌క్లబ్ వైరా వారిని సంప్రదించినట్లయితే కళ్ళను సేకరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నాళ్ళ నాగేశ్వరరావు, నంబూరు రామారావు, కాటేపల్లి రామకృష్ణ, తెల్లాకుల సందీప్, వనమా మల్లికార్జున్‌రావు, నంబూరు కనకదుర్గ, నర్సింహారావు, బోనాల సాయి నిఖిల్, కాటేపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**వైరా,డిసెంబర్06,ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు నందు సోమవారం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వర్ధంతి వేడుకలు జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు నంద్రు నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ ఈ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, గొల్లపూడి కృష్ణారావు, కొల్లి రమేష్, రేచర్ల శ్రీను, ఇండ్ల పుల్లయ్య, చిన్నకేసి నర్సింహారావు, గొల్లమండల సుధాకర్, కోటేశ్వరరావు, ఇండ్ల వెంకటి, ఇండ్ల కిరణ్, మచ్చరపు శ్రీను, కోట ప్రభాకర్, కంటిపూడి బెంజి, ఇండ్ల నాగేంద్రబాబు, పిడియాల బాబు, అద్దంకి రామస్వామి, నంద్రు గోపి, ఇండ్ల నాగరాజు, అద్దంకి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామిమి ఘనంగా అభిషేకాలు



**కారేపల్లి, డిసెంబర్ 6, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన కారేపల్లిలో గల సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప పీఠం వద్ద అయ్యప్ప మాలదారులు పూజారి నాగసాయిశర్మ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా పూజలు నిర్వహించారు. మండల దీక్షలో భాగంగా చివరి బుధవారం అవటంతో అయ్యప్ప స్వామి ఎంతో ప్రీతి అయిన అభిషేకాలను అంగరంగ వైభవంగా జరిపారు. పండ్ల రసాలు, కుంకుమ, గంధం, విభూదిలతో అభిషేకాలు కన్నుల పండుగగా సాగాయి. గాయకులు పాలిక శ్రీనివాస్, కట్టా రమేష్‌ల ఆద్వర్యంలో అయ్యప్ప భజనలతో ప్రాంగనం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో గురుస్వాములు పాలిక సారయ్య, గుగులోతు రాందాస్, కేతుమల్ల శ్రీనివాస్, శంకర్, సంగు సాయి, పాలిక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బీఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పించిన నేతలు



**కారేపల్లి,డిసెంబర్ 6, ప్రభాతవార్త :**

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధనల కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలని నాయకులు తలారి చంద్రప్రకాష్, ఆదరల రాములు బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్బంగా డా॥ బీఆర్ అంబేద్కర్ 27వ వర్దంతి కారేపల్లి గ్రామంలో అంబేద్కర్ సెంటర్‌లో గల బారతరత్న డా॥ బిఆర్ అంబేద్కర్ వర్దంతిని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..... ప్రజాస్వామిక విలువలకు, రాజ్యాంగ లక్ష్యాలకు ప్రమాదం వాటిల్లుతున్న ఈ నేపథ్యంలో అంబేద్కర్ భావజాలాన్ని అధ్యయనం చేయవల్సిన అవసరం మరింత ఏర్పడిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని తీర్చిదిద్దడమే కాదు, రాజ్యాంగ లక్ష్యాలు నేరవేర్చుకోవాలని ఆకాంక్షించారు. రాజ్యాంగ లక్ష్యాలు వాటికవే నెరవేరవు. అందుకు సామాజిక ఆర్దిక సమానత్వమే ప్రాతిపదిక అని నాడే బోధించారు. స్వాతంత్ర్యోద్యమ ప్రముఖులలో ప్రజాస్వామిక విలువల పట్ల గౌరవం ఉన్నదన్నారు. మన దేశంలో ఒక గణతంత్ర, ప్రజాస్వామిక, సామ్యవాద వ్యవస్దను నిర్మించుకోవాలనే విషయంలో ఆనాడు దాదాపుగా ఏకాబిప్రాయం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం సింగరేణి, మండల గౌరవాధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, అధ్యక్షులు ఆదర్ల రాములు, కారేపల్ల ఉపేంద్ర, దబ్బుడం సమ్మయ్య, కాకాటి వినీత్, డి నాగరాజు, బానోతు కిషన్ పాల్గొన్నారు.

## పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఏడీఏ శ్రీనివాసరావు

**కామేపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలంలో తుఫాన్ ప్రభావం వలన జరిగిన పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో ఖమ్మం వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకులు ఏ.శ్రీనివాసరావు బుధవారం పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.వరి కోత చేపట్టిన రైతులు ధాన్యాన్ని ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రదేశానికి తరలించి టార్పాలిన్ కవర్‌తో ధాన్యాన్ని కప్పి భద్రపరుచుకోవాలని కోరారు.తడిచిన వరి ధాన్యాన్ని 5శాతం ఉప్పుద్రావణంతో అనగా 1లీటరు నీటికి 50గ్రాముల ఉప్పు కలిపి వరి పనల మీద పిచికారి చేసినట్లయితే మొలకలు కాకుండా నివారించవచ్చునని రైతులకు సూచించారు.పత్తి, మిర్చి పంట పొలాల్లో అధికంగా చేరిన వర్షపు నీటిని ఎప్పటికప్పుడు బయటకు పోనిచ్చే విధంగా ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖాధికారి బి.తారాదేవి, వ్యవసాయ విస్తరణాధికారులు బి.మహేష్, బి.జగదీశ్వర్, జి.ఉష, కె.ప్రతిభ, ఎం.చంద్రకళ పాల్గొన్నారు.కాగా ముచ్చర్లలో దెబ్బతిన్న బత్తుల నారాయణ నాలుగు ఎకరాల వరితోపాటు పలువురు రైతుల పంటలను ఏఈవో జి.ఉష పరిశీలించారు.




## ఘనంగా అంబేద్కర్ 27వ వర్ధంతి



**కారేపలి, డిసెంబర్ 6, ప్రభాతవార్త :**

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 27వ వర్దంతి సందర్బంగా మండల పరిధిలోని పేరుపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే ప్రతి ఒక్కరికి స్వాతంత్ర్య ఫలాలు అందడం రాజకీయ అవకాశాలు రావడం జరుగుతుందని అన్నారు. సమాజంలో అంతరానితనం నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. విద్య ఉద్యోగాల్లో ఉన్నత స్దాయిలో బహుజనులు ఉన్నారంటే అంబేద్కర్ స్పూరి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆలయానికి మైక్ సెట్ వితరణ



**కారేపల్లి,డిసెంబర్ 6, ప్రభాతవార్త :**

వెంకటేశ్వర దేవస్దానం సంత దేవాలయంకు మైక్ సెట్ ను బుధవారం ఎన్ఆర్ఐ దిరిసాల నీరజ్‌కుమార్ దేవస్దానం చైర్మన్ అడ్డగోడ ఐలయ్యకు అందజేశారు. వెంకటేశ్వర దేవస్దానం పురాతన ఆలయ అభివృద్ధికి తన వంతుగా రూ. 15వేలు విలువ చేసే మైక్ సెట్‌ను అందజేశామన్నారు. ఆలయ చైర్మన్ మాట్లాడుతూ....దేవస్దానం ఆలయ అభివృద్దిలో తను ఒక భాగమైనందుకు సంతోషాన్ని వ్యక్తపరుస్తూ కారేపల్లిలోని ఈ పురాతన ఆలయాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క గ్రామస్తులపై ఉందని తెలిపారు. సంత ఆలయంలో మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దాతల సహకారంతో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు జరగకుండా సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఆలయానికి ఆదాయంగా ఉందని ధార్మిక కార్యక్రమాలను తప్పనిసరిగా భక్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సోమందల రాములు, దేవస్దానం సిబ్బంది గణితి నారాయణరావు పాల్గొన్నారు.

## ఊట్కూరు, గాదెపాడు బస్ సర్వీస్‌లను మరచిన ఖమ్మం డిపో ఆర్టీసీ అధికారులు

**కామేపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ఊట్కూరు, గాదెపాడు బస్ సర్వీసులను ఖమ్మం ఆర్టీసీ అధికారులు మరిచారు.గత 4వారాలుగా బస్ సర్వీసులు రాకపోవడంతో ప్రయాణీకులు, వ్యాపారులు, విద్యార్ధులు, ప్రజలు, అధికారులు, ఉద్యోగులు తీవ్ర అవస్ధలు పడుతున్నారు.తక్షణమే ఆర్టీసీ అధికారులు స్పందించి నిలిపివేసిన బస్ సర్వీసులను కొనసాగించి అవస్ధలను నివారించాలని ప్రయాణీకులు, మండల ప్రజలు బుధవారం డిమాండ్ చేశారు.లేని ఎడల ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

# నష్టపోయిన పంటలను పరిశీలించిన ఆర్డిఓ, తహశీల్దార్

కల్లూరు, డిసెంబర్ 06, ప్రభాతవార్త

కల్లూరు మండలంలో మిచౌంగ్ తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ధాన్యం రైతులను, మిర్చి రైతుల పంటలను ఆర్డిఓ అశోక్ చక్రవర్తి స్థానిక తహశీల్దార్ పులి సాంబశివుడితో కలిసి



పరిశీలించి, రైతులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుఫాన్ కారణంగా నష్టపరిహారాన్ని పరిశీలించి, అధికారులతో మాట్లాడి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించే విధంగా అంచనా వేసి నివేదికలు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. మండల పరిధిలోని వాచ్యానాయక్ తండా, లింగాల, చెన్నూరు, పెద్దకోరుకొండి, నారాయణపురం, ముచ్చవరం గ్రామాలలో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏనుగు సత్యంబాబు, భూక్యా శివనాయక్, కోడూరు సత్యం, తురాబలి, కోరం నరసయ్య, దామాల రాజు, ఎస్కె. ఉస్మాన్, నగేష్, నాగపత్న నగేష్, మచ్చా



వెంకటేశ్వరరావు, రమేష్, భాగం ప్రభాకర్, వెంకటేశ్వరరావు, కృష్ణారెడ్డి తదితరులున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తహశీల్దార్



మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ పులి సాంబశివుడు సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందవద్దని, ప్రతి రైతు వద్ద ప్రతి గింజను కొనుగోలు చేయటం జరుగుతుందని రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ఎం. వెంకట రామారావు, వ్యవసాయ అధికారి రూప, ఏఈఓ



దీపిక, కొనుగోలు కమిటి సభ్యులు రామలక్ష్మి, రైతులు, కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, కాశిమళ్ళ పురుషోత్తం, ఆళ్ళకుంట నరసింహారావు, ఇనుముల రాము, నాగబత్తి నరేష్, యాస శ్రీకాంత్, ఉసునూరు బాలకృష్ణ, పెద్దబోయిన నరసింహారావు, కిష్టంశెట్టి ఏడుకొండలు, బుర్రి వీరయ్య, రాచబంటి శ్రీను, జక్క కృష్ణయ్య, బోబోలు రమేష్, మాడిశెట్టి శ్రీనివాసరావు, పెద్దబోయిన శ్రీనివాసరావు, పండు, రాములు, పసుపులేటి శ్రీను, దామాల శ్రీను, తురాబలి, భాగం ప్రభాకర్, వి. నారాయణరావు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త




## దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన అధికారులు



పెనుబల్లి, డిసెంబర్ 06, ప్రభాతవార్త

మిచౌంగ్ తుఫాన్ వలన గత మూడు రోజులుగా కురుస్తున్న అధిక వర్షాల వలన మండల పరిధిలోని అనేక గ్రామాల్లో దెబ్బతిన్న పంట పొలాలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. మండల పరిధిలోని గౌరారం, పెనుబల్లి, రామచంద్రరావు బంజర్, ఉప్పలచెలక తదితర గ్రామాల్లోని వరి, మిరప, వ్యవసాయ క్షేత్రాలను వారు పరిశీలించారు. పంట నష్టం అంచనాలను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని వారు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏడిఏ యు. నరసింహారావు, ఉద్యానవన అధికారులు, మండల వ్యవసాయ అధికారి రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



తల్లాడ, డిసెంబర్ 06, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలను మండల కేంద్రమైన తల్లాడలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ సాధన కమిటి అధ్యక్షులు మోదుగు ఆశీర్వాదం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాధనా కమిటి అధ్యక్షులు మోదుగు ఆశీర్వాదం, నారపోగు ప్రసాద్, బోనాసి శ్రీను, తేళ్ళూరి చిన్న యేసు, ఈ. వెంకటేశ్వర్లు, జి. సురేష్ దేవా, డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## కోడి మాంసం పంపిణీ చేసిన దివ్యాంగుడు

తల్లాడ, ప్రభాతవార్త



మండల పరిధిలోని కొత్త మిట్టపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు షేక్ మెరూన్‌పాషా తన పెన్షన్ నెలకు సంబంధించిన రూ. 4 వేలతో 40 కుటుంబాలకు కోడి మాంసం పంపిణీ చేశాడు. ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గెలుపు పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ తన పింఛన్ రూ. 4 వేలతో ప్రతి కుటుంబానికి కేజి మాంసాన్ని అందజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో పాటు జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందడం పట్ల తన పింఛన్‌ను పేదలకు అందించినట్లు తెలిపారు.

## తుఫాన్‌నష్టంపై ఎమ్మెల్యే రాగమయి ఆరా

తల్లాడ, డిసెంబర్ 06, ప్రభాతవార్త

మండలంలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి అధికారులను విజ్ఞప్తి చేశారు. బుధవారం ఉదయం ఆమె హైద్రాబాద్ నుండి ఫోన్ చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని కోరగా ఇప్పటి వరకు ఎలాంటి ఇబ్బంది లేదని ఎమ్మెల్యేకు అధికారులు చెప్పినట్లు తెలిసింది.

## నష్టపోయిన రైతాంగానికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలి



తల్లాడ, డిసెంబర్ 06, ప్రభాతవార్త

మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో తల్లాడ మండలంలో వేలాది ఎకరాల్లో పంట నష్టపోయిన రైతాంగానికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని బిజేపి తల్లాడ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అన్నారుగూడెం, మల్లవరం, బిల్లుపాడు తదితర గ్రామాలో తడిసిన వరి, పత్తి, మిర్చి పంటలను పరిశీలించారు. తుఫాన్ కారణంగా రైతుల పరిస్థితి కడుదయనీయంగా మారిందని, రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్‌చేశారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గాదె కృష్ణారావు, రాయల రమేష్, ఎల్లంకి సుధాకర్, నాగేశ్వరరావు, మల్లిడి రామారావు ,రాయల నరసింహారావు, దొబ్బల సత్యనారాయణ, కొమ్మినేని చలపతిరావు, కొమ్మినేని రామారావు, చింతనిప్పు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## వాగులను పరిశీలించిన తహశీల్దార్, ఎంపిడిఓ

తల్లాడ, డిసెంబర్ 06, ప్రభాతవార్త



మండల పరిధిలోని బిల్లుపాడు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండగా బుధవారం ఉదయం తహశీల్దార్ వి. రవికుమార్, ఎంపిడిఓ కొండపల్లి శ్రీదేవి పరిశీలించారు. గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు బిల్లుపాడు, వెంగన్నపేట వెళ్ళే రోడ్డు వెంగన్నపేట, నూతనకల్ మధ్య ఉన్న వాగు పినపాక, వెంకటాపురం మధ్య ఉన్న వాగు ప్రవహిస్తుండగా వారు పరిశీలించి ప్రజలు వాగు దాటకుండా చర్యలు చేపట్టారు. ట్రాక్టర్లను రోడ్డుకు ఇరువైపులా అడ్డంగా పెట్టి వాగు పక్కకు వెళ్ళకుండా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. అన్నారుగూడెంలో పది మంది నిరాశ్రయులను పాఠశాలలో పునరావాసం కల్పించారు. అన్నారుగూడెంలో కొందరు గృహాల గోడలు మట్టితో ఉండటంతో ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయంగా సమీపంలోని పాఠశాలకు తరలించి భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు తెలిసింది. వీరి వెంట ఎఎస్ఓ తిరుపతిరావు, గిర్దావర్ భాస్కర్, కానిస్టేబుల్ బాలాజి పాల్గొన్నారు.

## అసమానతల అంతమే అంబేద్కర్‌కు ఇచ్చే నివాళి



మహబూబాబాద్,డిసెంబర్6,ప్రభాతవార్త

భారతదేశంలో అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడమే అంబేద్కర్‌కు మనం ఇచ్చే నివాళి అని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెలరాంమ్మూర్తి అన్నారు. అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక గాంధీపార్కులో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహేందర్,రాంమ్మూర్తి మాట్లాడుతూ కులం పునాదులపై ఒక జాతిని, ఒక నీతిని నిర్మించలేమన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కులధారిత సమాజాన్ని కూలదోసి మానవ సమాజాన్ని నిర్మించాలని ఆయన భావించారన్నారు. మనువాదం సృష్టించిన జబ్బు కులం అని మనస్మృతి గ్రంథాన్ని ఆనాడే తగలబెట్టిన విజయం అందరికి తెలిసిందే అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు చీపిరి యాకయ్య, నాగెల్లి సురేష్, కొమ్ము శ్రీనివాసన, గణేష్, చిరంజీవి, రాములు, శ్రీధర్, నాగేష్, జోగ్యనాయక్, సీతారాంనాయక్ పాల్గొన్నారు.

## తుఫాన్ బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,డిసెంబర్6,ప్రభాతవార్త



మిచౌన్గ తుఫాన్‌లో నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుందని బిసి సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి, మానుకోట జిల్లా కాంగ్రెస్ నాయకులు శంతన్‌రామరాజు రైతులకు భరోసా ఇచ్చారు. బుధవారం శనిగపురంలోని వరికల్లాలను, కోతకొచ్చిన వరిపంటలను పరిశీలించి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్‌తో ఫోన్‌లో మాట్లాడి రైతులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు మహబూబాబాద్ నియోజకవర్గంలోని పంటలు దెబ్బతిన్నాయన్నారు. కోతకొచ్చిన వరిపంటలతోపాటు పొలాల్లో ఉంచిన ధాన్యం తడిసిపోయిందన్నారు. అకాల వర్షానికి తడిసిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొంటుందన్నారు. గత ప్రభుత్వంలో రైతులు ఎదుర్కొన్న సమస్యలు పునరావృతం కావన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు రాంశెట్టి ఉప్పలయ్య, ప్రేమ్‌సాగర్ రామరాజు, సారయ్య, బాలరాజు, జాన్ విక్టర్, అలువాల వెంకన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ అహంకార వైఖరి వల్లనే బిఆర్ఎస్ ఓటమి: తమ్మినేని

*నేలకొండపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*

రాష్ట్రంలో అభివృద్ధి కొంత జరిగినా ప్రజల పట్ల మాజీ సిఎం కేసిఆర్ ప్రభుత్వం అనుసరించిన అహంకార వైఖరి వల్లనే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్ధులు ఓటమి పాలైనారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటం వద్ద సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మండల సిపిఎం పార్టీ జనరల్‌బాడీ సమావేశం జరిగింది. ఆతర్వాత స్ధానిక విలేకరులతో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ కేసిఆర్ చేసిన అభివృద్ధిని స్వీకరించడం కంటే కేసిఆర్ అహంకారాన్ని, అప్రజాస్వామిక ధోరణులను ఈ ఎన్నికలలో ప్రజలు ఓట్ల రూపంలో తిరస్కరించారని ఆయన చెప్పారు.



రాష్ట్రంలో కాంగ్రేస్ అధికారం లోకి రావడాన్ని సిపిఎం పార్టీ స్వాగతిస్తున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న రేవంత్‌రెడ్డికి ఆయన శుభాకాంక్షలు చెప్పారు. రాష్ట్రంలో నూతన కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజా అనుకూల పాలన సాగిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. కేసిఆర్ ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతను వ్యక్తం చేసేందుకు ప్రజలకు కాంగ్రేస్ పార్టీ ప్రత్యామ్నాయంగా కనిపించిందని ఆయన అన్నారు. రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టేందుకు బిజెపి పార్టీ కులాలు, మతాల పేరుతో అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించినా ప్రజలు తిరస్కరించారని ఆయన చెప్పారు. బిజెపి భావజాలాన్ని ఎదుర్కొని లౌకిక ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన చెప్పారు. ఈ ఎన్నికలలో సిపిఎం ఆశించిన స్ధాయిలో ఫలితాలు రాలేదని ఆయన అన్నారు. సిపిఎంకు రావలసిన ఓట్లు రాలేదని, కొంత ఓటు బ్యాంక్ చెదిరిన మాట వాస్తవం అన్నారు. ప్రస్తుతం జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో డబ్బుల ప్రభావంతో ఎన్నికల ఫలితాలు తారుమారైనాయని ఆయన అన్నారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర చెల్లించాలని ఆయన డిమాండ్ చేసారు. కమ్యునిస్టులకు ఓట్లు, సీట్లు ముఖ్యం కాదని ఆయన చెప్పారు. నిరంతరం ప్రజల వెంటే సిపిఎం పార్టీ ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని ఆయన చెప్పారు. ఈ

సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామరావు, రచ్చ నర్సింహరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, ఎడ్ల తిరుపతిరావు, మారుతి కొండలరావు, దేగల వెంకటేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ, కట్టెకోల వెంకన్న, బెల్లం లక్ష్మీ, దుగ్గి వెంకటేశ్వర్లు, ఎరదేశి నర్సింహరావు, కూరపాటి ప్రసాదు, అమిరబోయిన బిక్షం, మజీద్, దండా సూర్యనారాయణ, రావెళ్ళ అజయ్‌కుమార్, యలమద్ది లెనిన్ తదితరులు పాల్గొన్నారు.




## తుపాన్ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

*నేలకొండపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*



మిచౌంగ్ తుపాన్ దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు చేపట్టాలని నేలకొండపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రవణ్‌కుమార్ వెల్లడించారు. బుధవారం ప్రభుత్వ వైద్యశాల నందు జరిగిన సమావేశంలో హస్పిటల్ వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రవణ్‌కుమార్, డాక్టర్ నాగమణి మిచౌంగ్ తుపాన్ పట్ల ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్త చర్యలను, సూచనలను వివరించారు. అస్తమా (ఉబ్బసం, నిమ్ము) సివోపిడి సమస్యలు ఉన్నవారు చలి వాతావరణం కు దూరంగా ఉండాలని, వర్షంలో తడవకూడదని చెప్పారు. వేడిగా ఉన్న ఆహారంను మాత్రమే తీసుకోవాలని, కాచి చల్లార్చిన నీరు మాత్రమే తాగాలని, జలుబు, దగ్గు సమస్యలు రాకుండా ఉండేందుకు మాస్ ్క ధరించాలని చెప్పారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సిహెచ్‌వో చావ దుర్గ, హెచ్‌ఇవోలు వీరన్న, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

*నేలకొండపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 67వ వర ్ధంతి వేడుకలు బుధవారం నేలకొండపల్లిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు మండల బిఆర్ఎస్ ఎస్సీ సెల్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటంకు బిఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు పూలమాలలు వేసి ఘన ంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ డైరక్టర్ బచ్చలకూరి శ్రీనివాసరావు, మండల బిఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు కుక్కల సామేలు, బొలికొండ వెంకటనారాయణ, పెద్దపాక వెంకటేశ్వర్లు, మాదాసు ఆదాం, పగిడికత్తుల సిద్ధు, పగిడికత్తుల నాగేంద్రబాబు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి....

*తిరుమలాయపాలెం, డిసెంబర్ 6, ప్రభాతవార్త :*

తిరుమలాయపాలెం, మాందాపురం, బీరోలు పలు గ్రామాల్లో తుపాన్ కారణంగా పంటలు నష్టపోయిన పొలాలను రైతాంగాన్ని బుధవారం మండల వ్యవసాయ శాఖ అధికారి నారెడ్డి సీతారంరెడ్డి సందర్శించి ప్రస్తుతం కురుస్తున్న వర్షాలపై రైతులకు అవగాహన కల్పించారు. రానున్న 2రోజులు ఖమ్మం జిల్లాలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో గంటకు 40-50కిలీ మీటర్ వేగంతో కూడిన భారీ నుంచి అతి



భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు విత్తనాలు వేసుకోవటం, మందులు పిచికారి చేయటం, ఎరువులు వేయ్యటం, వరి కోత చేపట్టడం వంటి వ్యవసాయ పనులను తాత్కాలికంగా వాయిదా వేసుకోవటం శ్రేయస్కరమని సూచించారు. వరి కోత చేపట్టిన రైతులు ధాన్యాన్ని ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రదేశానికి తరలించి టార్పాలిన్ కవర్‌తో ధాన్యాన్ని కప్పి భద్రపరచుకోవాలని, ఒకవేళ ధాన్యం తడిచినట్లేతే లీటర్ నీటికి 50గ్రాములు చొప్పున ఉప్పును కలిపి పిచికారి చేయడం వలన గింజలు మొలకెత్తకుండా ఉంటాయని సూచించారు. స్మార్ట్ ఫోన్ వాడే రైతులందరూ గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉన్న దామిని యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవడం ద్వారా పిడుగు పడే అవకాశం ఉన్న ప్రదేశాలను యుందుగానే గమనించవచ్చునని, తద్వారా సురక్షితమైన ప్రదేశాలకు వెళ్ళవచ్చని సూచించారు. పిడుగుపాటు సమయంలో చెట్ల కింద ఉండరాదని సూచించారు. ఈకార్యక్రమంలో ఏఈవోలు పి వేధిత, బి రచన, ఆసియా, ప్రదీప్, నవనీత్, ఈశ్వరి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి గెలుపులో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు

*తిరుమలాయపాలెం, డిసెంబర్ 6, ప్రభాతవార్త :*



నవంబర్ 30న జరిగని తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్ధి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని అఖండ విజయంతో గెలిపించిన పాలేరు నియోజకవర్గ ప్రజలకు పేరు పేరునా కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ పాలేరు కాంగ్రెస్ డివిజన్ నాయకులు చావా శివరామకృష్ణ అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అరాచక పాలనను గద్దె దించి అనునిత్యం పేద ప్రజల సంక్షేమాన్ని కోరే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్వాగతించిన ప్రజలకు రుణపడి ఉంటామని కాంగ్రెస్ మేనిపెస్టోలో పొందుపరిచిన 6గ్యారంటిలతో పాటు కోరిన ప్రజా పరిపాలనను సాధిస్తామన్నారు. పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ అధిష్టానం పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేరును ప్రకటించినప్పటి నుండి నియోజకవర్గ కాంగ్రెస్ సైనికులు అభిమానులు ప్రతి ఒక్కరు కంకణం బద్దులే శ్రీనివాస్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేసిన వారందరికీ పేరు పెరునా ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. గురువారం తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న రేవంత్‌రెడ్డికి, మంత్రివర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## పొన్నెకల్లులో అంబేద్కర్ కు నివాళులు



*కామేపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కామేపల్లి మండలం పొన్నెకల్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి బుధవారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ సేవలను గ్రామ పెద్దలు గింజల నర్సింహారెడ్డి, ఎంపీటీసీ రాంరెడ్డి జగన్నాథరెడ్డి, యూత్ లీడర్ వల్లభనేని అశోక్, వార్డు మెంబర్‌లు శిలాసాగర్, నాగేశ్వరరావు కొనియాడారు. ఘనంగా నిర్వహించిన ఈ వర్ధంతి కార్యక్రమంలో గుగులోత్ వీరన్న, కుర్ర శ్రీకాంత్, నూకల శ్రావణ్, రమేష్, గింజల వెంకటరెడ్డి, అంగన్వాడీ టీచర్లు ఝాన్సీ, జ్యోతి, మహిళలు, పందుల కళా, మాలపోలు గోపికృష్ణ, దోమల మరియ, చప్పిడి స్వామి, లక్ష్మీ, పద్మ, రాహేలు, భాను, లింగరాజు, సునీల్‌లు పాల్గొని నివాళులర్పించి సేవలను కొనియాడారు.

## కాంగ్రెస్ హాయాంలో గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం: మల్లిబాబు



*కామేపల్లి, డిసెంబర్ 6 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ హాయాంలో గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని గత ప్రభుత్వం తండాలను గ్రామ పంచాయితీలుగా విభజించడమే జరిగిందేతప్ప ప్రత్యేక నిధులు గాని, పంచాయితీ భవనాలు గాని మంజూరు చేయకపోవడం వలన గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందని పొంగులేటి ప్రధాన అనుచరుడు డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్ అన్నారు. అట్టి సమస్యలను పరిష్కరించుకుని గ్రామాలను ప్రగతి పథంలో నిలుపుకుందామని అన్నారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో బండిపాడు, రాయిగూడెం, రుక్కితండా గ్రామాల ప్రజలతో బుధవారం నిర్వహించిన సమావేశంలో మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ.....కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోకవర్గ అభ్యర్ధి కోరం కనకయ్యను ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రికార్డు స్ధాయిలో అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ... గత ప్రభుత్వం గిరిజన తండాలను అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చి కేవలం పంచాయితీలుగా గుర్తించి వాటి అభివృద్ధి కొరకు రకరకాల వాగ్దానాలు ఇవ్వడం జరిగిందని, గ్రామాలలో అంతర్గత రోడ్లు, వీధిలైట్లు సౌకర్యం, నీటి సౌకర్యం లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని అందుకే మాట ఇచ్చి మోసం చేసిన గత ప్రభుత్వాన్ని గద్దెదించడం జరిగిందని అన్నారు. గ్రామాల సమస్యల్ని కాంగ్రెస్ పార్టీ దృష్టికి తీసుకువెళ్ళి పొంగులేటి శ్రీనన్న, తుమ్మల నాగేశ్వరరావుల సహాకారంతో గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని, అదే విధంగా బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయిందని, పార్టీ సానుభూతిపరులు ఉక్రోషంతో, ఆవేశంతో గతంలో లాగా దౌర్జన్యాలు చేసే అవకాశం ఉందని, ఎవ్వరు ఏలాంటి తొందర పడకుండా శాంతిభద్రతలతో సమస్యలను మనం కాపాడవల్సి న అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో దారావత్ హరిచంద్ర, కొప్పుల వెంకన్న, పరిమిశెట్టి సాంబయ్య, ఉబ్బని రాములు, చిన్నబోయిన సత్యం, కోట పెద్దరాజు, లకావత్ రాములు, బానోత్ దేవ్‌సింగ్, బానోత్ ధాన్య, బానోత్ పెద్దదేవ్‌సింగ్, బానోత్ అశోక్, కానబోయిన బిక్షం, గుగులోత్ బాసు, గుగులోత్ లాల్‌సింగ్, కుర్సం రవి, ముత్తబోయిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను సర్వే చేసి ప్రతిపాదనలు సమర్పించాలి

## వ్యవసాయ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

ఖమ్మం,డిసెంబర్ 6, ప్రభాతవార్త

వర్షాల వల్ల దెబ్బతిన్న పంటల సర్వే చేసి ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ వ్యవసాయ అధికారులను బుధవారం ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కూసుమంచి మండలంలో పర్యటించారు. కూసుమంచి గంగదేవి చెరువు ప్రక్కన ఉన్న దెబ్బతిన్న వరి పొలాన్ని కలెక్టర్ పరిశీలించారు. సర్వే చేసి పంట నష్ట నివేదికలు సమర్పించాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండాలన్నారు. పాలేరు గ్రామంలో ఐకెపి ద్వారా నిర్వహించబడుచున్న ధాన్యం కొనుగోలు కేంద్రాని తనిఖీ చేశారు. ఇంత వరకు ఎంత మంది రైతుల నుండి ఎంత మేర ధాన్యం కొనుగోలు చేసింది...? అడిగి తెలుసుకున్నారు. వర్షం వల్ల రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సరిపోను టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు.



జక్కేపల్లి గ్రామంలఅఔ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంచే నిర్వహించబడుచున్న విత్తనాలు, ఎరువులు, పురుగు, కలుపు మందుల విక్రయ కేంద్రాన్ని పరిశీలించారు. సంఘం పరిధిలో ఎంత మేర విత్తనాలు, ఎరువులు ఆవశ్యకత ఉన్నది...? ఎంత మేర లభ్యత ఉన్నది...? అడిగి తెలుసుకున్నారు. డిమాండ్ మేరకు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రాంతంలో వ్యవసాయ పరిస్థితి ఏఏ పంటలు పండించేది...? అక్కడి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్‌సింగ్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా గ్రామీణాభివృద్ధి



అధికారిణి విద్యాచందన, జిల్లా సహకార అధికారిణి విజయకుమారి, జిల్లా పౌరసరఫరాల అధికారిణి శ్రీలత, ఎంపీడీవో రమాదేవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ముంపు ప్రాంతాల సందర్శనలో కలెక్టర్

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 6 ప్రభాతవార్త:

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచనలు పాటించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా పేర్కొన్నారు. బుధవారం తుఫాన్ ప్రభావంతో మండలంలో నష్టపోయిన పంటలను, ముంపుకు గురైన ప్రాంతాలను కలెక్టర్



సందర్శించారు. మండలంలోని ఊట్లపల్లి, వినాయకపురం గ్రామాల్లో సందర్శించిన కలెక్టర్ తుఫాన్‌తో పాడైన పంటలను, ముంపుకు గురైన గృహాలను, కోతకు గురైన రహదారులను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి ధైర్యం చెప్పారు. అధికారులు చేయాల్సిన తదుపరి చర్యలను దిశా నిర్దేశం చేశారు. ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. మండలంలో తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ శిరీష, తహశీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఇరిగేషన్, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలుఅప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్

కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 6 – ప్రభాతవార్త:

మిచౌంగ్ తుఫాన్ ప్రభావం వల్ల జిల్లాలో పలు చోట్ల చెరువులు, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. భారీ వర్ష సూచన దృష్ట్యా జిల్లా రెడ్ అలెర్ట్‌లో ఉందని చెప్పారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు, అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవులు ప్రకటించామని అన్నారు. పొంగి పొర్లుతున్న వాగులు, అలుగులు దాటే ప్రయత్నం చేయవద్దని ప్రజలకు సూచించారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా బారికేడ్లు ఏర్పాటు చేయించామని, మండల స్థాయి యంత్రాంగం పటిష్ట రక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. పొంగుతున్న వాగులు, చెరువు, అలుగులు వీక్షించేందుకు ఎవరినీ అనుమతించవద్దని నియంత్రణ చేయాలని అన్నారు. విద్యా సంస్థలకు సెలవు ప్రకటించినందున హాస్టళ్ళు, ఇండ్లలో ఉండే విద్యార్థులు బయటకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

# వర్షాలు, వరదల పట్ల పోలీసుల ముందస్తు చర్యలకు ప్రజలు సహకరించాలి

## - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 6 – ప్రభాతవార్త:



మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో జిల్లాలో బారీగా కురుస్తున్న వర్షాల కారణంగా వివిధ ప్రదేశాల్లో రోడ్లపై నీరు చేరడం ద్వారా పోలీసు వారు అట్టి ప్రదేశాల్లో ప్రజలు రోడ్లు దాటకుండా ఉండేందుకు బారికేడ్లు ఏర్పాటు చేసి ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, భారీ వర్షాల కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకు ఒడా పోలీసులు చేపడుతున్న ముందస్తు చర్యలకు ప్రజలంతా సహకరించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వాగుఒడ్డుగూడెం వదనద వాగు రోడ్డుపై సుమారు 5 అడుగులపైన ప్రవహిస్తుందని, అశ్వారావుపేట ఊట్లపల్లి గ్రామంలోకి భారీగా నీరు చేరాయని, కొత్తగూడెం నుంచి పెనుబల్లి రోడ్డుపై ఒక అడుగు ఎత్తులో నీరు ప్రవహిస్తున్నాయని, రాకపోకలు నిషేధించడమైందని, దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నాచారం నుంచి నాగుపల్లి వెళ్లే రోడ్డు ఆసన్నగూడెం వద్ద మల్లెపూల వాగు రోడ్డుపై 2 అడుగులు పైన నీరు ప్రవహిస్తున్నందున రాకపోకలు నిషేధించడమైందని అన్నారు. దమ్మపేట మొద్దులగూడెం వద్ద రోడ్డుపై 2 అడుగుల పైన నీరు ప్రవహిస్తున్నందున రాకపోకలు నిషేధించామని, చండ్రుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతలచెరువు (జీవీ మాల్) వద్ద రోడ్డుపై 2 అడుగులు పైన ప్రవహిస్తున్నందున బారికేడ్లు ఏర్పాటు చేశామన్నారు. సుజాతనగర్ మండలం లక్ష్మీపురం గ్రామం వద్ద ఉన్న వాగు పొంగి రోడ్డుపై 1.5 అడుగులు పైన ప్రవహిస్తున్నందున రాక పోకలు నిషేధించడమైందని, జూలూరు పాడు కారకర్ల నుంచి అనంతారం వెళ్లే రోడ్డుపై ఒక అడుగుపైన ప్రవాహం ఉండటంతో రాకపోకలు నిషేధించడమైందని చెప్పారు. ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటికి రావొద్దని, ప్రజలకు సహకారం అందించాలని కోరారు.

# పర్ణశాలలో నారచీరలను ముంచెత్తిన వరద నీరు

## -సీతమ్మవారి కుటీరంలోకి చేరిన వర్షం నీరు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :





మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో దుమ్ముగూడెం మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల వద్ద సీతవాగులో భారీగా వరద నీరు చేరడంతో సీతమ్మవారి నారచీరల ప్రదేశం నీట మునిగింది. అలాగే పర్ణశాల దేవాలయం పక్కనే ఉన్న పంచవటి కుటీరం వద్ద వర్షపు నీరు చేరడంతో సీతారామలక్ష్మణుడు, రావణాసురుడి విగ్రహాల వద్ద వర్షపు నీరు చేరింది. దుమ్ముగూడెం మండల సరిహద్దు ఛత్తీస్‌ఘడ్, సీతవాగు పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం పడడంతో సీత వాగు ఉదృతంగా ప్రవహించింది. దీంతో పర్ణశాలలో ఉన్న సీతమ్మవారి నారచీరల ప్రదేశం వద్ద వామనగుంటలు, సీతమ్మవారి విగ్రహం, శ్రీరామచంద్రుని రాతి సింహాసనం, నారచీరల ప్రదేశం, వరద ఉధృతికి నీట మునిగింది. దీంతో పర్ణశాలకు వచ్చిన భక్తులు నారచీరల ప్రదేశాన్ని తిలకించకుండానే వెనుతిరిగారు. అలాగే సీతమ్మవారి పంచవటి కుటీరం వద్ద వర్షపు నీరు చేరడంతో దేవాలయ అధికారులు కుటీరంలో నిల్వ ఉన్న వర్షపు నీరును తొలగించేందుకు చర్యలు చేపట్టారు. భారీ వర్షాలకు పర్ణశాలలో దుకాణ సముదాయాలు మూతబడ్డాయి. దుమ్ము గూడెం మండల వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు అనేక చోట్ల వాగులు, వం కలు పొంగి ప్రవహిస్తుండడంతో జనజీవనం హస్తవ్యస్తంగా తయా రైంది. రోజువారీ కూలీ పనులు చేసుకునే ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

# సబ్ సెంటర్ల పనులను త్వరతగతిన పూర్తిచేయాలి : ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాచలంలోని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో బుధవారం ఐటీడీఏ పిఓ ఛాంబర్‌లో యూనిట్ అధికారులతో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ.. ఐటీడీఏ పరిధిలో అసంపూర్తిగా ఉన్న వివిధ రకాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను పీఓ ఆదేశించారు. సబ్ సెంటర్ల పనులను త్వరతగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పదవ తరగతిలో ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, గురుకులం పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత



సాధించాలని సంబంధిత అధికారులను పీఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏడీ అగ్రికల్చర్ ఉదయ భాస్కర్, డిఎంహెచ్ఓ శిరీష, డిసిహెచ్ఎస్ రవిబాబు, ఉద్యానవన శాఖ అధికారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.